RNI NO. TELTEL/2021/81092 | Published from Jagtial | Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 347 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 10, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## వీఏఓలపై ప్రభుత్వం వివక్ష

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు**



హైదరాబాద్,మే9, (ప్రజా మంటలు): ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు నోటీసులు రాగానే ఆగ మాగమై ఢిల్లీకి మంత్రులను, పెద్దపెద్ద లాయర్లను పంపిన సీఎం కెసిఆర్ ..మండుటెండలో ఇబ్బందులు పడుతూ సమ్మె చేస్తున్న వీఏఓలపై వివక్ష చూపు తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. 32 జిల్లాల్లో వీఏఓలు సమ్మె చేస్తుండగా మంత్రి హరీశ్‌కు భయపడి సిద్దిపేటలో సమ్మె చేయడం లేదన్నారు. ఈ రోజు కాకపోయినా రేపయినా టెంట్ వేస్తారన్నారు. వీఏఓలకు నెలకు రూ.10 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.3,900 మాత్రమే ఇస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత కూడా లేదన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం 23 రోజులనుంచి సమ్మె చేస్తున్న వీఏఓల గురించి కేసీఆర్‌గానీ, మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.




# ఫలితాలు వచ్చేశాయ్..

- తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల
- మరోమారు సత్తా చాటిన బాలికలు
- ఫలితాల్లో 61.68 శాతం ఉత్తీర్ణత నమోదు
- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఫలితాలు
- జూన్ 4 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు
- ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజీ మార్కుల తొలగింపు
- ఫలితాల విడుదల సందర్భంగా మంత్రి సబిత ప్రకటన

హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు): తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. మరోమారు ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమం నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో జరిగింది. ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించవచ్చు. రాష్ట్రంలో ఈ ఏడాది మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు నిర్వహించిన ఇంటర్ పరీక్షలకు మొత్తం 9.47 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.ఫస్టియర్ 4,33,082 మంది హాజరైతే 2,72,208 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో 62.85 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సెకండియర్‌లో 3,80,920 మంది హాజరైతే 2,56,241 మంది ఉత్తీర్ణత సాధించగా, 67.27 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో 61.68 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా, బాలికలు 68.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 54.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఎంసెట్ విషయంలో ఇంటర్ వెయిటేజీని తీసేస్తున్నామని ప్రకటించారు. పిల్లలు ఎవరూ కూడా ఒత్తిడికి గురికావొద్దనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు ఆందోళన చెందవద్దని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. జూన్ 4 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు మరింతగా చదివి మంచి మార్కులను సాధించాలని తెలిపారు. విద్యార్థులను తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఇంటర్ సెకండియర్ లో ఫెయిలైన విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దనే ఎంసెట్ లో ఇంటర్ మార్కుల వెయిటేజ్ తొలిగించామని సబితా తెలిపారు. మే 10 నుంచి రీ కౌంటింగ్, వెరిఫికేషన్ స్టార్ట్ అవుతుందని, ఇందుకోసం ఫీజు చెల్లించుకోవచ్చునని మంత్రి సబిత తెలిపారు. నాంపల్లిలోని ఇంటర్ బోర్డు ఆఫీసులో ఉదయం 11 గంటలకు


మిగతా... 2లో

## ఉచిత పథకాలతో...

# అప్పుల తిప్పలు..!

**అప్పులతో ఎప్పటికైనా ముప్పే- విపరీతమైన అప్పులు అభివృద్ధికి దెబ్బ**

**ఉచిత పథకాలు సవరించకుంటే తిప్పలే**



హైదరాబాద్(ప్రజా మంటలు): ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రభుత్వాలు విచ్చలవిడిగా అప్పులు చేస్తూ.. ప్రభుత్వ భూములు అమ్ముతూ జనాకర్షక పథకాలు, ఉచితాలు అమలు చేస్తున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగున్నప్పుడు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంలో తప్పు లేదు. కానీ అప్పులు చేసి, భూములనమ్మి సంక్షేమ పథకాల పేరిట డబ్బులు పంచడం అంటే రాష్ట్రాన్ని ఇంకింత అప్పుల ఊబిలోకి తీసుకుపోవడమే అవుతుంది. మితిమీరిన అప్పులు భవిష్యత్ తరాల వారికి గుదిబండగా తయారయ్యే ప్రమాదముంది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అప్పులపైనే ప్రభుత్వాలు నడుస్తున్నాయి. రానురాను ఇవి విపరీతంగా పెరుగుతున్నా పాలకులు దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి, ఆయా ప్రభుత్వాలు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రవేశపెట్టే ఉచితాలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉంది. సంక్షేమ పథకాలు రెండు రకాలు. మొదటి దాంట్లో ప్రభుత్వం విద్య, వైద్యం, రోడ్లు వంటి వాటిని అభివృద్ధి చేస్తుంది. దాంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పేదలు చదువు అంది అభివృద్ధి చెందుతారు. ఉచిత వైద్యం పొంది ఆరోగ్యంగా ఉంటారు. ఇక రెండవ దాంట్లో వ్యక్తి(ఓటరు)ను దృష్టిలో పెట్టుకొని అమలు చేసే సంక్షేమ పథకాలు. ప్రస్తుతం తెలంగాణలో అమలు చేస్తున్నట్లు కల్యాణలక్ష్మి, డబుల్‌బెడ్‌రూమ్‌ఇండ్లు, గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరెలు, రైతు బంధు, పింఛన్లు తదితరాలు. రెండవ రకంలో సమాజంతో సంబంధం లేకుండా లబ్ధిదారులకు నేరుగా లాభం చేకూరుతోంది. కొన్ని దేశాలు మితిమీరిన సంక్షేమ పథకాలు, ఉచితాలు ప్రవేశపెట్టి కొద్దికాలంలోనే దివాలా తీసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ప్రపంచంలో అత్యధికంగా చమురు నిల్వలు ఉన్న వెనిజులా దేశం సంక్షేమ పథకాల పేరిట లెక్కకు

మిగతా... 2లో



## అధికారమే లక్ష్యంగా

# బిజెపి పోరు

**కెసిఆర్ అవినీతి బూచితో ప్రజల్లోకి**

హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు): తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పార్టీ కృషి చేస్తోంది. కాంగ్రెస్‌తో సహా దేశంలోని అన్ని పార్టీలు సహా కుటుంబ పార్టీలేనని భాజపా భావిస్తోంది. తమది మాత్రమే ప్రజల పార్టీగా ఆ ఆపర్టీనేతలు ఎప్పుడూ వల్లిస్తుంటారు.కేసీఆర్ అవినీతిపై నాయకులు ప్రశ్నించాలని జాతీయ స్థాయిలో ఆదేశాలు జారీ అయ్యాయి. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. తెలంగాణలో భాజపాకి మంచి అవకాశాలు ఉన్నాయని అమిత్ షా తెలిపారు. కేసీఆర్ సర్కార్ అవినీతిపై నాయకులంతా నిలదీయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ విస్తరణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

మిగతా... 2లో

## నేడు కర్నాటక

# అసెంబ్లీ ఎన్నికలు

**ఆఫర్లతో ముందుకు వచ్చిన హోటళ్లు**

**మయూర హోటళ్లలో 50శాతం రాయితీ**

**నిసర్గ హోటల్‌లో ఉచితంగా టిఫిన్**

బెంగళూరు,మే9,(ప్రజా మంటలు): కర్ణాటక ఎన్నికలకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయయ్యాయి.కర్ణాటకలో మొత్తం 224 నియోజక వర్గాలకు మే 10న బుధవారం పోలింగ్ జరుగనుంది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సన్నాహాలు చేసింది. కాంగ్రెస్, బీజేపీ.. రెండు పార్టీలు ఇప్పటికే హోరాహోరీగా ఎన్నికల ప్రచారాన్ని కూడా నిర్వహించాయి. మేం గెలుస్తామంటే మేం గెలుస్తామంటూ విశ్వాసాన్ని కూడా వ్యక్తం చేస్తున్నాయి. మరోసారి జేడీ (ఎస్) కూడా కర్ణాటక రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతుండడం గమనార్హం. ఇక కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 13న వెలువడనున్నాయి. కర్ణాటకలో మే 10న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలు హోటల్లు

మిగతా... 2లో



## నేడు టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు): తెలంగాణ పదో తరగతి ఫలితాలు 10న బుధవారం విడుదల కానున్నాయి. పది ఫలితాలను బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేయనున్నారు. పది ఫలితాలను విడుదల అనంతరం వెబ్‌సైట్‌లో అందుబాటుల ఉంచుతారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పది పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. టెన్త్ ఎగ్జామ్స్‌కు 99.63 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పది పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 4,86,194 మంది దరఖాస్తు చేసుకోగా, 4,84,384 మంది ఎగ్జామ్స్ రాశారు. 1,809 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రయివేటు విద్యార్థులు 443 మంది దరఖాస్తు చేసుకోగా, 191 మంది మాత్రమే హాజరయ్యారు.

## నగరంలో మరోమారు

# ఉగ్ర కదలికలు

**16 మందిని ఆదుపులోకి తీసుకున్న పోలీసులు**

**భోపాల్‌కు చెందిన 11మంది..హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అరెస్ట్**

హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు): హైదరాబాదులో మరోసారి ఉగ్ర కదలికలు బయటపడ్డాయి. కేంద్ర ఇంటెలిజెన్స్ సాయంతో భోపాల్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్‌తో పాటు తెలంగాణ

మిగతా... 2లో





## దేశంలో సౌత్, నార్త్ అనే

# వర్గీకరణ తగదు..


**దర్యాప్తు సంస్థలు సౌత్ గ్రూపు అని ప్రస్తావించడం సరికాదు**

**ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ,మే9,(ప్రజా మంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో దర్యాప్తు సంస్థలు సౌత్ గ్రూపు అని ప్రస్తావించడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. దేశంలో సౌత్, నార్త్ అనే వర్గీకరణ తగదని, అన్ని ప్రాంతాల పర్జల మనోభావాలను గౌరవించాలని వ్యాఖ్యానించింది. అయితే.. ఆయా సంస్థలు ఎందుకు సౌత్ గ్రూపు అని ప్రస్తావించాయో, అలా ఎందుకు పిలవాల్సి వచ్చిందో తెలియడం లేదని పేర్కొంది. దేశంలో ఎవరూ సౌత్, నార్త్ అన్న వర్గీకరణ చేయరాదని సూచించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ 'సౌత్ గ్రూప్', 'సౌత్ లాబీ' అని పేర్కొనడాన్ని తప్పుపడుతూ

మిగతా... 2లో

## ప్రజానాడి




## పంచాయితీ సెక్రటరీల

# రెగ్యులరైజ్ చేయాలి

- సిఎం కెసిఆర్‌కు రేవంత్ రెడ్డి లేఖ

హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు): జూనియర్ పంచాయితీ సెక్రటరీల రెగ్యులరైజేషన్ చేయాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. వారి ఆందోళనలను గుర్తించి, గతంలో ఇచ్చిన హామీ మేరకు వారికి న్యాయం చేయాలని కోరారు, ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. జూనియర్ పంచా యితీ కార్యదర్శుల పరిస్థితి బానిసలకంటే హీనంగా తయారైందన్నారు. వాళ్లతో గొడ్డు చాకిరీ చేయించుకుని వారి హక్కులను పరి రక్షించడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రద ర్శిస్తోందని మండిపడ్డారు. గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమ



కుట్టినట్టు అయినా లేదని విమర్శించారు. దేశంలోనే మా పంచాయితీలు ఆదర్శం అందుకే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుంది అని గొప్పలు చెప్పుకుంటోందని.. ఆ గొప్పల వెనుక జూనియర్

మిగతా... 2లో

## మణిపూర్ హైకోర్టు

# పరిధి దాటింది

- ఒక తెగను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎలా చెబుతారు
- మణిపూర్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మే9,(ప్రజా మంటలు): షెడ్యూల్డ్ తెగల జాబితాలో ఒక తెగను చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించే అధికారం మణిపూర్ హైకోర్టుకు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

మిగతా... 2లో






# ఫలితాలు వచ్చేశాయ్..

**మొదటిపేజీ తరువాయి..**
ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఆమె వెల్లడించారు. ఈ రోజు సాయంత్రం ఐదు గంటల వరకువిద్యార్థులు కలర్ ప్రింట్ మెమోస్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని చెప్పారు.

విద్యార్థి దశలో ఇంటర్ అనేది కీలకమైందన్నారు. జీవితానికి టర్నింగ్ పాయింట్. మన రాష్ట్రంలో ఫస్టియర్, సెకండియర్ 9,45,153 మంది హాజరయ్యారు. 1473 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాం. 26 వేల మంది సేవలందించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన అన్ని విభాగాల వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది ఫస్టియర్ ఫలితాలో 63.85 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో అమ్మాయిలే పైచేయి సాధించారు. ఇందులో 75శాతంతో మేడ్చల్ మొదటిస్థానంలో నిలువగా, రంగారెడ్డి జిల్లా రెండో స్థానంలో నిలిచింది. ఇక సెకండియర్ ఫలితాలో 67.26 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 85శాతంతో మొదటిస్థానంలో ములుగు జిల్లా నిలిచింది. ఫస్టియర్, సెకండియర్ రెండు ఫలితాల్లో మెదక్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. అయితే గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఫస్టియర్‌లో 2శాతం తగ్గగా, సెకండియర్లో 1శాతం ఫలితాలు తగ్గాయి.

# నగరంలో మరోమారు ఉగ్ర కదలికలు

**మొదటిపేజీ తరువాయి..**
పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి 16 మందిని ఆదుపులోకి తీసుకున్నారు. భోపాల్‌కు చెందిన 11మంది, హైదరాబాద్‌కు చెందిన ఐదుగురిని అరెస్ట్ చేశారు. నిందుతులను హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్న పోలీసులు మధ్యప్రదేశ్ కు తరలిస్తున్నారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్స్, సాహిత్యం, కత్తులు, ఎలక్ట్రానిక్ డివైస్, డ్రాగన్‌లు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా ఇస్లామిక్ జిహాదీని కూడా పోలీసులుల స్వాధీనం చేసుకున్నారు. వీరంతా 18 నెలల నుంచి హైదరాబాద్ లోనే మకాం ఉంటున్నారు. యవతను ఉగ్రవాదం వైపు టెర్రరిస్టులు మళ్లిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులను విచారిస్తే మరి కొన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉంది.ఎక్కడో మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన పోలీసులు.. హైదరాబాద్‌లో 16 మందిని.. ఉగ్రవాదులు అనే అనుమానంతో అరెస్ట్ చేయటం సంచలనంగా మారింది. దీంతో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఇదే క్రమంలో ప్రజలు సైతం షాక్ అయ్యారు. హైదరాబాద్‌లో ఉగ్ర కదలికలు.. 16 మంది అరెస్ట్ వార్తలతో.. గతంలో లుంబిని పార్క్, దిల్ ఖుష్ నగర్, గోకుల్ చాట్ బాంబు పేలుళ్లను గుర్తు చేసుకుంటున్నారు. అసలే ఎన్నికల సమయం కావటంతో రాజకీయంగా హై ఓల్టేజీలో ఉన్నాయి పాలిటిక్స్. ఇదే సమయంలో మధ్యప్రదేశ్ పోలీసులు.. హైదరాబాద్ వచ్చి మరీ 16 మందిని అరెస్ట్ చేయటం కలకలం రేపుతోంది.

# పంచాయితీ సెక్రటరీల రెగ్యులరైజ్ చేయాలి

**మొదటిపేజీ తరువాయి..**
పంచాయితీ కార్యదర్శులు పడిన శ్రమ ఉందన్నారు. వారి కష్టంతో రాష్ట్రంలో గ్రామపంచాయితీలకు 79 అవార్డులు వచ్చిన విషయాన్ని మరిచిపోవద్దని ఆయన తెలిపారు. ఇంత చేసి అవార్డులు తెస్తే వారి సర్వీసులను రెగ్యులర్ చేయకుండా వేధించడం సరైంది కాదన్నారు. వారి కష్టానికి తమ ప్రభుత్వం ఇచ్చే రివార్డు ఇదేనా? అని ప్రశ్నించారు. సమ్మె విరమించి ఉద్యోగాల్లో చేరకుంటే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడటం మీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఎంతో పనిభారం పెరిగినా భరిస్తూ రెగ్యులర్ చేస్తారని వారు ఆశగా ఎదురు చూశారని అన్నారు. నాలుగేళ్ల ప్రొబేషన్ పీరియడ్ ముగిసినా తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కులేదని మండిపడ్డారు. రాష్ట్రంలో పాలన ఉన్నట్టా లేనట్టా అని నిలదీశారు. ఇప్పటికైనా పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచి, వారి తరపున ప్రత్యక్ష కార్యచరణకు కూడా సిద్ధమవుతామని రేవంత్ రెడ్డి లేఖలో స్పష్టం చేశారు.

# మణిపూర్ హైకోర్టు పరిధి దాటింది

**మొదటిపేజీ తరువాయి..**
సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్జేబీ పార్థివాలాతో కూడిన ధర్మాసనం మణిపూర్ జరుగుతున్న ఆందోళనలకు సంబంధించిన అంశాలపై విచారణ చేపట్టిన సమయంలోఈ వ్యాఖ్యలు చేసింది. మణిపుర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించి సుప్రీం కోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. మొదటిది మణిపుర్ ట్రైబల్ ఫోరమ్ సిట్ దర్యాప్తు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్, ఎస్టీ జాబితాలో మెయిటీ కమ్యూనిటీని చేర్చడాన్ని పరిగణించాలని మణిపుర్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ శాసనసభ హిల్ ఏరియాస్ కమిటీ ఛైర్మన్ డింగ్‌లింగ్ గాంగ్ మరో పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై మంగలవారం సుప్రీం కోర్టు విచారణ చేపట్టి ఆ వ్యాఖ్యలు చేసింది. ఎస్టీ జాబితాలో ఒక తెగను చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం హైకోర్టు పరిధిలోకి రాదని గ్యాంగ్ మీ కోర్టులో వాదించారు. ఎస్టీల జాబితాలో మెయిటీ కమ్యూనిటీని చేర్చాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రోజులుగా మణిపుర్ లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి.

రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు ఏర్పడి, ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణల్లో 19 మందికి పైగా గిరిజనులు మరణించారు. పోలీసులు ఆయా ప్రాంతాల్లో ఇంటర్నెట్ నిలిపేసి, కఠిన ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

# కర్ణాటక ఎన్నికల వేళ.. హోటళ్ల ఆఫర్లు

## సోషల్ మీడియా ప్రచారాలపై నగరపాలక సంస్థ అప్రమత్తం

### ఇలాంటి ఆఫర్లు వద్దంటూ హెచ్చరికలు

**బెంగళూరు, మే9, (ప్రజా మంటలు):** కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలకు కేవలం ఒక్కరోజే ఉండడంతో రాష్ట్రంలోని పలు హోటళ్లు ఓటర్లను ఆకర్షించేందుకు కొన్ని ప్రత్యేక ఆపర్లు ప్రకటించాయి. దీనికి సంబంధించి




సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోన్న ఆఫర్లను దృష్టిలో ఉంచుకుని బృహత్ బెంగళూరు మహానగర పాలికే చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్ కీలక ప్రకటన చేశారు. ఈ తరహా ఆఫర్లను ఎవరూ ప్రకటించవద్దని, డిస్కౌంట్ల పేరుతో ఎలాంటి తినుబండారాలను అందించవద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు. నగరంలోని నిసర్గ గ్రాండ్‌తో పాటు చాళుక్య సామ్రాట్ అనే హోటళ్లు పలు ఆఫర్లను ప్రకటించాయి. కానీ అందులో రాజకీయంగానీ, పక్షపాత ధోరణి గాని లేదని.. కేవలం ఓటింగ్ శాతాన్ని పెంచడానికే ఈ డిసౌంట్లను ప్రకటించినట్టు అధికారులు తెలిపారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బెంగళూరులో 54.7శాతం పోలింగ్ నమోదైన నేపథ్యంలో.. అప్పట్నుంచి ఈ ఆఫర్ల ట్రెండ్ మొదలైనట్టు తెలుస్తోంది. ఇంతకుముందే ఓటర్లకు ఉచిత అల్పాహారం అందిస్తామని నృపత్ ఉంగ రోడ్‌లోని హోటల్ నిసర్గ గ్రాండ్ తెలిపింది. అందులో భాగంగా బటర్ దోసె, మైసూర్ పాక్, కూల్ డ్రింక్ లను అందిస్తామని వెల్లడించింది. 2018, 2019లోనూ ఇలాంటి ఆఫర్లతో ఓటర్లను ఆకర్షించిన ఈ హోటల్.. ఈ సారి కూడా స్పెషల్ ఆఫర్స్ తో ముందు కొచ్చింది. 2018లో 3900మంది, 2019లో 5100మంది ఓటర్ కస్టమర్లు తమ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకున్నారని, అందులో కొందరు సినీ నటులు కూడా ఉన్నారని హోటల్ యజమాని కృష్ణ రాజ్ తెలిపారు. ఈసారి కూడా ఎన్నికల పండగ కోసం ఎదురు చూస్తున్నామన్నారు.

దీంతో పాటు 100మంది కొత్త ఓటర్లకు సినిమా టికెట్టును కూడా ఉచితంగా అందిస్తామని హోటల్ హోర్డింగ్‌లో తెలిపింది. అందులో భాగంగా మొదటి 100మంది కొత్త ఓటర్లకు కన్నడ సినిమా టికెట్ ను ఫ్రీగా ఇవ్వనున్నామని, ఈ విషయంపై కన్నడ ఫిల్మ్ ఛాంబర్ తోనూ చర్చించినట్టు హోటల్ వెల్లడించింది. ఇక చర్చి స్ట్రీట్ లోని చాళుక్య సామ్రాట్ కేఫ్ ఓటర్లకు ఉ.7.30 నుంచి 11.30 వరకు ఉచిత అల్పాహారం అందించాలని నిర్ణయించింది.

# మీ కలలను సాకారం చేస్తా

## కన్నడ ప్రజలకు ప్రధాని మోడీ విజ్ఞప్తి : వీడియో సందేశం విడుదల

**న్యూఢిల్లీ,మే9,(ప్రజా మంటలు):** కన్నడ ప్రజల కలలను తన సొంత కలలుగా భావించి, వారి కలలను సాకారం చేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. ఈనెల 10న కర్ణాటక ఎన్నికల్లో గెలుపు కోసం హోరాహోరాగా పార్టీలు సాగించిన ప్రచారం ముగిసిన నేపథ్యంలో



కన్నడ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ఒక వీడియో సందేశాన్ని ఇచ్చారు. బీజేపీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఈ వీడియో పోస్టయింది. మీ కలలే నా కలలు. మీ తీర్మానమే నా తీర్మానం అని మోదీ ఆ వీడియోలో స్పష్టం చేశారు. మీ కలలు సాకారం చేస్తా.. అంటూ కన్నడ ప్రజలకు మోదీ బహిరంగ విజ్ఞప్తి చేశారు. కర్ణాటకను రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలపాలంటే ఈనెల 10న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగిన పౌరులుగా ఓటు వేయాలని మోదీ పిలుపునిచ్చారు. దేశ ఆర్థికవ్యవస్థలో కర్ణాటక ప్రాధాన్యతను వివరిస్తూ, భారతదేశం ఇండియాలోనే అది పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఐదవ స్థానంలో ఉందని, త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. కర్ణాటక ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిని వృద్ధి చెందినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. కర్ణాటకలోని మూడున్నరేళ్ల డబుల్ ఇంజన్ ప్రభుత్వ పనితీరు ప్రశంసనీయమని అన్నారు. కోవిడ్ సమయంలోనూ కర్ణాటక బీజేపీ నాయకత్వంలో ఏడాదిలో 90 వేల కోట్ల పెట్టుబడులను చూశామని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కర్ణాటకలో విదేశీ పెట్టుబడులు ఏడాదికి 30 వేల కోట్ల మేరకు మాత్రమే వచ్చేవని అన్నారు. కర్ణాటక యువత పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. కర్ణాటక రాష్ట్రాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. సిటీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం, గ్రామాలు, సిటీల్లో జీవనప్రమాణాలు మెరుగుపరచడం, మహిళలు, యువకులకు కొత్త అవకాశాల కల్పనకు బీజేపీ ప్రభుత్వం అత్యంత విధేయతతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఇన్నొవేషన్‌లో కర్ణాటకను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్దిదిద్దాలని తాము కోరుకుంటున్నట్టు ప్రధాని చెప్పారు. విద్య, ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంలో కర్ణాటకను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని, వ్యవసాయరంగంలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపరేలా బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని, కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. కకర్ణాటకలో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్, జనతాదళ్- సెక్యులర్ మధ్య పోటీ ఉంది. 224 మంది సభ్యుల కర్ణాటక అసెంబ్లీకి ఈనెల 10న పోలింగ్ జరుగనుండగా, 13న ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంది. 113 స్థానాలు గెలిచిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.

# విపక్షాల ఐక్యత కోసం నితీశ్ తంటాలు

## తాజాగా ఒడిషా సిఎం నవీన్‌తో భేటీ

## పొత్తులపై చర్చించలేదన్ ఒడిషా సిఎం

**భువనేశ్వర్,మే9,(ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికలకు ముందే విపక్షాల ఐక్యతకు కొద్దికాలంగా ప్రయత్నాలు సాగిస్తున్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తాజాగా ఒడిశా ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ చీఫ్ నవీన్ పట్నాయక్ ను మంగళవారంనాడు కలుసుకున్నారు. భువనేశ్వర్‌లో



ఉభయులూ సమావేశమయ్యాయి. ఇటీవలే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో నితీష్, ఆయన డిప్యూటీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సమావేశమయ్యాయి. మమతా బెనర్జీ సైతం కొద్ది రోజుల క్రితం నవీన్ పట్నాయక్‌తో సమావేశమయ్యారు. నితీష్, నవీన్ పట్నాయక్ సమావేశంలో రాజకీయ చర్యలపై కాకుండా ఉభయుల మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాలపై ముచ్చటించుకున్నట్టు తెలుస్తోంది. సమావేశానంతరం మీడియాతో పట్నాయక్ మాట్లాడుతూ, చాలా ఏళ్లుగా తామిద్దరూ మంచిమిత్రులమని, తమ మధ్య సంభాషణల్లో పొత్తులకు సంబంధించిన ప్రస్తావన రాలేదని చెప్పారు. నవీన్ పట్నాయక్ మొదట్నించీ ఇటు కాంగ్రెస్‌కు, అటు బీజేపీకి సమదూరం పాటిస్తున్నారు. కేంద్రంలో ఎవరు ప్రభుత్వంలో ఉన్నా వారితో మైత్రి సంబంధాలు నెరపుతున్నారు. అయినప్పటికీ నితీష్ కుమార్‌తో ఉన్న సుహృద్భావ సంబంధాల రీత్యా ఆయనను కలుసుకునేందుకు అంగీకరించారు. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో ఈ ఇద్దరూ క్యాబినెట్ సహచరులుగా ఉన్నారు. కాగా, అన్ని విపక్ష పార్టీల నేతలతో మే 18న ఢిల్లీలో భారీ సమావేశానికి నితీష్ కుమార్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సమావేశానికి నవీన్ పట్నాయక్ హాజరుపై నితీష్ పెద్దగా ఆశలు పెట్టుకోనప్పటికీ, బీజేపీ వ్యతిరేక కూటమి వైపు పట్నాయక్‌ను తీసుకురాగలననే ఆశాభావంతో ఉన్నారు. కాగా, విపక్ష నేతల సమావేశం పాట్నాలో జరపాలని నితీష్ కుమార్ ఇటీవల తనను కలిసిన సందర్భంగా మమతా బెనర్జీ సూచించారు. మరోవైపు, విపక్ష ఐక్యతా ప్రయత్నాలలో భాగంగా ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరేలను ఈనెల 11న నితీష్ కలుసుకోనున్నారు.

ఇప్పటికే నితీష్ పలువురు నేతలను కలుసుకున్నారు. వీరిలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తదితరులు ఉన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సైతం బీఆర్ఎస్‌ను జాతీయ స్థాయికి తీసుకు వెళ్లే సంకల్పంతో రాష్ట్రాల్లో పర్యటిస్తూ గత ఆగస్టులో నితీష్ కుమార్‌ను కలుసుకున్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని సంకీర్ణ కూటమిలో చేరాలనే ఆలోచనకు ఆయన సుముఖంగానే ఉన్నప్పటికీ, రాహుల్ గాంధీని కూటమి నేతగా ప్రాజెక్ట్ చేసే విషయంలో ఆయనకు అభ్యంతరాలు ఉన్నట్టు తెలుస్తోంది.

# ప్రతిభ కనబర్చిన పోలీసులకు అవార్డులు

## రవీంద్రభారతిలో నేడు హోంమంత్రి అందచేత

**హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు):** విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు అవార్డులు, సేవా పతకాలను బుధవారం ప్రదానం చేయనున్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించనున్న కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, డీజీపీ అంజనీకుమార్ ఈ పతకాలను అందించ నున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే గ్యాలంటరీ అవార్డుల తరహాలోనే అత్యుత్తమ సర్వీసులు అందించే పోలీసు అధికారులకు సైతం తెలంగాణ ప్రభుత్వం కొద్ది సంవత్సరాలుగా అవార్డులను ప్రకటిస్తున్నది. 2022 సంవత్సరానికి గాను 30 మంది పోలీస్ అధికారులకు అతి ఉత్కృష్ట సేవా పతకం, 28 మందికి ఉత్కృష్ట సేవా పతకం, అసాధారణ ఆసూచన కుశలత పతకం ఏడుగురికి, ఇన్వెస్టిగేషన్‌లో ప్రతిభ చూపిన ఎనిమిది మందికి హోంమినిస్టర్ మెడల్స్, ట్రైనింగ్ సమయంలో ప్రతిభ చూపిన 11 మందికి హోంమంత్రి మెడల్స్, శౌర్య పతకం 11 మంది, మహోన్నత సేవ పతకానికి ఏడుగు పోలీస్ అధికారులు ఎంపికయ్యారు.




తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సేవా పతకం-2019లో 84 మందికి, ఆంత్రిక్ సురక్ష సేవా పతకం-2019 కింద 28 మందికి పతకాలను ప్రదానం చేయనున్నారు. ఈ పతకాలను అందుకోనున్న వారిలో డీజీపీతో పాటు అడిషనల్ డీజీలు, ఇద్దరు ఐజీలు, ఒక డీఐజీ, ఒక ఎస్పీలు, ఐదుగురు అడిషనల్ ఎస్పీలు, 22 మంది డీఎస్పీలు ఉన్నారు. వీరితో పాటు 39 మంది ఇన్‌స్పెక్టర్లు, 57 మంది ఎస్ఐలు, 31 మంది ఏఎస్ఐలు, 22 మంది హెడ్ కానిస్టేబుల్స్, 96 మంది కానిస్టేబుల్స్ ఉన్నారని అధికారులు వివరించారు.

# ఉచిత పథకాలతో... అప్పుల తిప్పలు..!

**మొదటిపేజీ తరువాయి..**
మించి ఖర్చు చేసింది. అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పడిపోవడంతో దివాల తీసి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. దాంతో ప్రభుత్వాలు పడిపోయి దేశంలో అస్థిరత, అరాచకం చోటు చేసుకున్నాయి. గ్రీసు దేశం ప్రపంచానికి ప్రజాస్వామ్య జీవన విధానం, తత్వశాస్త్రం, రంగస్థలం, ఒలింపిక్ క్రీడలు వంటివి అందించిన ఒక అభివృద్ధి చెందిన రాజ్యం. మితిమీరిన సంక్షేమ పథకాలు అమలు చేసి ఈ దేశం కూడా దివాలా తీసింది. శాంతి భద్రతల సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. మన పొరుగు దేశమైన శ్రీలంక పరిస్థితి వేరుగా చెప్పనక్కర్లేదు. తెలంగాణ రాష్ట్రం రెండు రకాలుగా అప్పులు చేస్తోంది. ఒకటి నేరుగా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుంటోంది. ఇలా తీసుకున్న అప్పు రాష్ట్ర బడ్జెట్ పద్దుల్లో చూపిస్తోంది. ఎఫ్ఆర్‌బీఎమ్(ద్రవ్య వినిమయ చట్టం) ప్రకారం రాష్ట్రాలు అప్పులు చేయడానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. అలాగే కేంద్రం అనుమతి కూడా అవసరం. ఇక రెండవ రకం ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా. వీటి ద్వారా తీసుకుంటున్న అప్పులకు ప్రభుత్వం ప్రత్యక్షంగా ఉండదు. పూచికత్తు మాత్రమే ఇస్తుంది. కార్పొరేషన్లు పెద్ద ఎత్తున అప్పులు తీసుకున్నా అవి ప్రభుత్వ లెక్కలోకి రావు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా కార్పొరేషన్ల ద్వారా చేస్తున్న అప్పు ఎంతా అన్నది ప్రజలకు తెలియడం లేదు. పాలనలో వివిధ కార్యక్రమాలకు అప్పులు తీసుకోవడంలో తప్పు లేదు. అయితే అటువంటి అప్పు పెట్టుబడుల కింద ఖర్చు చేస్తే ఆదాయం వస్తుంది. తిరిగి కట్టే పరిస్థితి ఉంటుంది. అలా కాకుండా ప్రజాకర్షణ పథకాలకు అప్పులు చేస్తే ఆర్థిక సమస్యలు వస్తాయి. ప్రభుత్వాలు పథకాల పేరిట ఖర్చులు తగ్గించి నాణ్యమైన విద్య, ఆరోగ్యం వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఉత్పాదక రంగం పైన ఖర్చు చేస్తే.. ఉపాధి అవకాశాలు పెరిగి పేదలకు మేలు జరుగుతుంది. ఎన్నికల్లో గెలుపు కోసం విచక్షణారహితంగా ఉచితాలు ప్రకటించడం, ఉద్యోగస్తుల జీతభత్యాలు పెద్ద ఎత్తున పెంచటం, మద్యం అమ్మకాలతో ఆదాయాన్ని సమకూర్చుకోవడం ఎన్నటికైనా ముప్పే.

# అధికారమే లక్ష్యంగా బిజెపి పోరు

**మొదటిపేజీ తరువాయి..**
దళిత బస్తీలకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలని వివరించారు. యువమోర్చా, యువజన సంఘాలు, స్పోర్ట్స్ పర్సన్స్‌తో మాట్లాడాలని తెలిపారు. మహిళా మోర్చా స్వయం సహాయక బృందాలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. కేసీఆర్ సర్కార్ అవినీతి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై మాట్లాడాలంటూ చేసిన హితబోధలు ఏ మేరకు ససక్సెస్ అవుతాయో చూడాలి. భాజపాకు దేశంలో ఏ పార్టీ సాటికాదని.. దేశంలోని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలూ కుటుంబ పార్టీలేనని జేపీ నడ్డా విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు బీజేపీకి మంచి అవకాశం ఉందని, ఇందుకోసం గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలను అందరూ కలిసికట్టుగా అమలు చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్చ పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లిస్తోందని, దీనిపై ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలోకి వచ్చే నాయకులను, కార్యకర్తలను ఆహ్వానించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని పార్టీ నాయకులకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా దిశా నిర్దేశం చేశారు.

# నేడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి..**
ఓటర్ల కోసం ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. కర్ణాటకలోని ప్రభుత్వ హోటళ్లు 50 శాతం తగ్గింపును ప్రకటించాయి. ఈ ఆఫర్‌ను మే 10న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే అన్ని కర్ణాటక స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మయూర హోటళ్లలో పొందవచ్చు. పోలింగ్ రోజున బయటకు వెళ్లి ఓటు వేయమని ప్రజలను ప్రోత్సహించేందు ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లను ప్రోత్సహించడానికి, కర్ణాటక రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ యాజమాన్యంలోని 'మయూర' హోటళ్లలో బసపై 50? ప్రత్యేక తగ్గింపును అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఓటు వేసే ప్రజలకు/పర్యాటకులకు ఈ ప్రత్యేక రాయితీని వర్తిస్తుందని అధికారులు తెలిపారు.

ఈ ఆఫర్ ను పొందాలనుకునే తప్పనిసరిగా ఓటు వేయాలని, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహించే మయూర హోటళ్లు కర్ణాటక అంతటా, రాష్ట్రంలోని అన్ని ప్రధాన పర్యాటక ప్రదేశాలలో ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు కేవలం కొద్ది సమయం ఉన్నందున, బెంగళూరులోని ఒక హోటల్ ఓటర్లను, ముఖ్యంగా మొదటిసారి ఓటేసే వారిని ప్రోత్సహించడానికి ఒక టెంప్టింగ్ ఆఫర్‌తో ముందుకు వచ్చింది. నగరంలోని నిసర్గ హోటల్ ఈ క్రేజీ ఆఫర్ తో ఓటర్లను ఆకర్షిస్తోంది. పోలింగ్ కేంద్రాల్లో ఓటేసి, చేతి వేలికి రాసిన సిరా చూపిన వారికి ఈ స్పెషల్ ఆఫర్ వర్తించనున్నట్టు హోటల్ యాజమాన్యం వెల్లడించింది.

సిరా వేసిన వేలిని చూపించే ఓటర్లకు ఉచితంగా బెన్నె దోసె, మైసూర్ పాక్, గ్లాసు జ్యూస్ అందజేస్తామని హోటల్ ప్రకటించింది. అదనపు ప్రోత్సాహకంగా.. మొదటి సారి ఓటేసే వారికి ఈ హోటల్ ఒక కన్నడ సినిమా టిక్కెట్‌ను కూడా ఉచితంగా అందజేస్తోంది. ఓటర్లను ప్రోత్సహించేందుకు ఈ హోటల్ ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఇదేం మొదటిసారి కాదు. ఈ హోటల్ గతంలోనూ ఇదే తరహా ఆఫర్లతో ఓటర్లను ప్రోత్సహిస్తూ వస్తోంది. అలా ఈ హోటల్ ఈ ఏడాదితో మూడు సార్లు ఆఫర్లు ప్రకటించిన హోటల్‌గా పేరు తెచ్చుకోనుంది. ఇంతకుమునుపు 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఆ తర్వాత 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఉచితంగా పలు సేవలను అందిస్తూ ఈ హోటల్ వార్తల్లో నిలిచింది.

# దేశంలో సౌత్, నార్త్ అనే వర్గీకరణ తగదు..

**మొదటిపేజీ తరువాయి..**
బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వర్గీకరణ దిశలో 'సౌత్ గ్రూప్, సౌత్ లాబీ' అని ప్రస్తావించడం రాజ్యాంగ విరుద్ధమని, అలాంటి భాష ఉపయోగించకూడదని దర్యాప్తు సంస్థల్ని ఆదేశించాలని కార్తీక్ రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. దర్యాప్తు సంస్థలు వాడుతున్న భాష దేశంలో వర్గీకరణకు దారితీసేలా ఉందని కార్తీక్ తరపు అడ్వొకేట్ వాదనలు కొనసాగించారు.

అయితే.. ఈ పిటిషన్‌పై జోక్యం చేసుకోబోమన్న బెంచ్.. కార్తీక్ రెడ్డి తన పిటిషన్ కాపీలను రిప్రజంటేషన్ రూపంలో కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని సూచించింది. ఇకపై దర్యాప్తు సంస్థల తీరుపై అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని విచారణ ముగించింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ బి.యస్. లత


**ధర్మపురి మే 09 (ప్రజామంటలు):** వ్యవసాయ మార్కెట్ కమిటి ధర్మపురి మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యు)



బి.యస్. లత సందర్శించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ.... మార్కెట్ యార్డునకు ఆరబెట్టిన ధాన్యాన్ని తేమ 17% మాత్రమే తేవాలని తెలిపారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలు తప్పకుండ పాటించి గిట్టు బాటు ధర పొందాలని రైతులకు సూచించారు. అకాల వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని కొనుగోలు ప్రక్రియలు వేగవంతం చేయాలనీ కోరారు. ఈ సందర్భనలో మార్కెట్ కమిటి చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్, జైన ప్యాక్స్ చైర్మన్ సొల్ల నరేష్, ఎమ్మార్వో ఎన్.వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ ఎండి. అకీం, ఏఈఓ నవ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు లెక్చరర్లు

**జగిత్యాల మే 09 (ప్రజామంటలు):** జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసినందుకు జూనియర్, డిగ్రీ, తదితర ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఉద్యోగాలను పర్మినెంటు అయి, ఉద్యోగాల్లో చేరిన సందర్భంగా సీఎం



కేసిఆర్, కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఉద్యోగులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తెలంగాణలో అమలు చేస్తున్నామని, ఉద్యోగులను కేసిఆర్ బిడ్డల్లా కాపాడుకుంటున్నారు అని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ధర్నాలు వీడి విధుల్లో చేరాలని, 15 వేల నుండి 29 వేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వంకు అండగా ఉండాలని అన్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాల

### విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 09 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు జూపాక మాధురి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో



466/470 మార్కులతో స్టేట్ రెండవ ర్యాంకు,బానుక దివ్య 465/470 స్టేట్ మూడవ ర్యాంకు మరియు ద్వితీయ సంవత్సరంలో సరిగల్ల శ్రియ బైపిసి విభాగం లో 985/1000 మార్కులతో స్టేట్ 6వ ర్యాంక్ సాధించగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో అక్కడ ఉన్న తెలుగు విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నియమించిన బృందంలో కలకత్తా విమానాశ్రయంలో సేవలందిస్తున్న జనగామ జిల్లా డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్.

## నాయిబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహాన్ని ప్రారంభించిన కరీంనగర్ మేయర్ సునీల్ రావు

**చిగురుమామిడి మే 09 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉజ్వల పార్క్ సమీపంలో ప్రభుత్వ నిధుల ద్వార నిర్మించిన నాయిబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహాన్ని నగర ప్రథమ పౌరులు యాదగిరి సునిల్ రావు ప్రారంభం చేసినారు ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో సునీల్ రావు మాట్లాడుతూ.... నాయిబ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం



తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ ఈ విద్యార్థి వసతి గృహం నిర్మాణం కోసం నిధులు కేటాయించిందని రానున్న రోజులలో కూడ నాయి బ్రాహ్మణులకు విద్యార్థి వసతి అభివృద్ధికి జిల్లా మంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ కట్టుబడి ఉన్నారని ఇదే విషయం వారు మీకు తెలియజేయమని చెప్పారని వారు అన్నారు. తెలంగాణ నాయిబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నాయిబ్రాహ్మణులు జీవనోపాధి కోసం నిర్వహించుకునే క్షౌరశాలలకు తామరు 250 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకం అందించిన తమరికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయిబ్రాహ్మణుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాము.

అదేవిధంగా నాయిబ్రాహ్మణులకు ఉన్నటువంటి మిగితా కొన్ని సమస్యలను పరిష్కరించడానికి మీరు కృషి చెయ్యాలని వారు కోరారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాయిబ్రాహ్మణ కులస్తుల సమాజిక అభివృద్ధికి, ఆర్థికపరమైన అభివృద్ధికి, అదేవిధంగా రాజకీయ పరమైన చైతన్యం కోసం ఈ క్రింది ఎవరికి వారు కృషి చెయ్యాలని వారు అన్నారు. విద్యార్థి వసతి



గృహాన్ని ప్రారంభించి అభివృద్ధికి సహాకరిస్తాను అని హామి ఇచ్చిన మేయర్ కు జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మానల కిషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గర్శకుర్తి శంకర్, శ్రీరాముల రమేష్, శ్రీరాముల శ్రీకాంత్, గర్శకుర్తి రాజశేఖర్, గడ్డం రాజు, నడిగొట్టు కుమార్, మల్లెంకి శ్రీనివాస్, గర్శకుర్తి నర్సయ్య, బోనకుర్తి సాయికృష్ణ, శ్రీరాముల బాల సురేందర్, కల్యాణం శ్రీనివాస్ సమ్మెట శ్రీనివాస్ గుంజపడుగు పవన్ కుమార్, శ్రీరాముల రమేష్ ముని, కుర్మిల రాజు, చెరుకు రమేష్, రాచకొండ శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీల సమస్యను పరిష్కరించకుండా సమ్మెను విరమించాలని సర్కులర్ జారీ చేయడం అనైతిక చర్య

- తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్, జక్కోజు వెంకటేశ్వర్లు

**కరీంనగర్ మే 09 (ప్రజామంటలు):** పంచాయతీ సెక్రటరీల నిరవధిక సమ్మె రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కు అని దానిని కాల రాసే విధంగా సమ్మెను విరమించాలని సర్కులర్ జారీ చేయడం అనైతిక చర్య అని తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా కో ఆర్డినేటర్ మహమ్మద్ ఫయాజ్ అలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా శాఖ పత్రిక ప్రకటన విడుదల చేసింది. సంఘాలు పెట్టుకుని సమస్యలు పరిష్కరించుకోవడం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు అని స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తయిన రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. సమ్మెకు వెళ్తున్నామని నోటీస్ ఇచ్చినప్పటికీ స్పందించకుండా ఎలాంటి చర్చలు జరుపుకుండా



సమస్యను పరిష్కరించకుండా బెదిరింపు ధోరణితో సర్కులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రెగ్యులరైజ్ చేస్తాం విధులలో చేరండి అని హామీ ఇస్తే పంచాయతీ సెక్రెటరీ లు విధుల్లో చేరేవారు. కానీ ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వకుండా విధుల్లో చేరమని సర్కులర్ జారీ చేయడం సమంజసం కాదని అన్నారు. పంచాయతీ సెక్రెటరీ ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు సమ్మెను ముందుకు తీసుకు పోవాలని కోరారు. వారికి పూర్తిస్థాయి నైతిక మద్దతు తెలియజేస్తున్నట్లు వారు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఐటీ ఉద్యోగాల ఇంటర్వ్యూను సద్వినియోగం చేసుకోండి

- డా. కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల టౌన్ మే 09 (ప్రజామంటలు):** రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో డా.కల్వకుంట్ల సంజయ్ కృషితో మొట్టమొదటిసారిగా కోరుట్ల నియోజకవర్గ కేంద్రానికి ఐటీ కంపెనీ రావడం శుభ సూచకమని సంజయ్ పేర్కొన్నారు. కోరట్ల నియోజకవర్గంలో స్థాపించబడుతున్న వివిఫై ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపనీ కోరుట్ల పట్టణంలో త్వరలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఈ నెల 16వ తేదీన కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూస్ ఉంటాయని. ఇంటర్వ్యూ తర్వాత ఎంపిక అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తారని కావున ఈ అవకాశాన్ని కోరుట్ల నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోరుట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మెట్ పల్లి పట్టణ క్యాంపు క్యార్యాలయంలో మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఇంటర్వ్యూస్ కొనసాగుతాయి. ఇందులో ఎటువంటి




రాజకీయ పైరవీలు ఉండవని నైపుణ్యం గల యువతకె ఉద్యోగ అవకాశం కలుగుతుంది. కావున యువత సద్వినియోగం చేసుకోగలరని డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రెస్ మీట్ లో తెలియజేశారు.

## మే 15 నుంచి సీఎం కప్ టోర్నమెంట్

- ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి

**చిగురుమామిడి మే 09 (ప్రజామంటలు):** ఈనెల 15 నుంచి 17 వరకు మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీఎం కప్ టోర్నమెంట్ మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు మంగళవారం ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల స్థాయి ఆటల పోటీలు ఈనెల 15 నుంచి 17 వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలు 18 నుంచి 36 సంవత్సరాల వయసుగల మహిళలకు, పురుషులకు వివిధ విభాగాలలో నిర్వహించబడునని చెప్పారు. మండల స్థాయిలో పుట్ బాల్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో మరియు అథ్లెటిక్స్ (100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెం) లాంగ్ జంప్, షాట్ పుట్ వంటి ఆటల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. కావున మండలంలోని ప్రతి గ్రామం నుండి 1టీమ్ తప్పనిసరిగా పైన పేర్కొన్న ఆటలలో పాల్గొనాలని సూచించారు. ఈ ఆటల పోటీలకు నేటి నుంచి 14వ తేది వరకు ఈ క్రింది నెంబర్ 9959451012 హన్మంతు పిఈటికి ఫోన్ చేసి ఎంట్రీ చేసుకోగలరని చెప్పారు. ఈసమావేశంలో జెడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపిడివో నర్సయ్య, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, నాయబ్



తహశీల్దార్ రవికుమార్, ఎంపిఓ శ్రావణ్ కుమార్, పిఈటి హన్మంతు పాల్గొన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసిలో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంక్ 990/1000 సాధించిన "నూనావత్ మనిమాల"

**మల్లాపూర్ మే 09 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన, యస్.సి.యస్.టి ఉపాధ్యాయ సంఘ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు-హారిక కుమార్తె 'నూనావత్ మనిమాల' ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసిలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంక్ లో నిలవడంపై గ్రామ ప్రజాప్రతినిధులు విద్యార్థిని, విద్యార్థి తల్లిదండ్రులను అభినందిచారు. భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, డాక్టర్ గా



తయారై బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం మా గ్రామానికి గర్వకారణం అని సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్, ఎంపీటీసీ ఏనుగు రాంరెడ్డి అన్నారు.

## సమ్మర్ క్యాంపులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ మే 09 (ప్రజామంటలు):** జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో సమ్మర్ క్యాంపు నిర్వాహకులైన శిక్షకులకు క్రీడా సామాగ్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో




ఈ క్యాంపులు ఈ నెల 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, అర్బన్ పరిధిలో 2, రూరల్ పరిధిలో 10 క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఔత్సాహికులైన 14 సంవత్సరాల లోపు బాల బాలికలు ఈ క్యాంపులో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ క్యాంపులలో వాలీబాల్, సాఫ్ట్బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, మార్షల్ ఆర్ట్స్, ఫుట్బాల్, టైక్వాన్, బాక్సింగ్ తదితర క్రీడలలో శిక్షణ పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణా శిభిరాలను జిల్లాలోని ఆసక్తి గల బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన జనగామ కేజీబీవీ విద్యార్థినులు

**జనగామ మే 09 (ప్రజామంటలు):** ఇంటర్ ఫలితాల్లో జనగామ కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎం.పి.సి 395/470, టి. అంజలి, బైపిసి 370/440







జి.ఝాన్సీ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి 970/1000 ఎ. కావ్య, బైపిసి 920/1000, వి. అమృత వర్షిణి, బైపిసి 919/1000, సి.హెచ్. లక్ష్మి ప్రసన్న ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కేజీబీవీ జనగామ కళాశాల స్పెషల్ ఆఫీసర్ డి. రాణి, ఉపాధ్యాయురాలు కొట్టె శ్రీలత, ఉపాధ్యాయినుల బృందం అభినందించారు.

## మూలరాంపూర్‌లో గ్రామ సభ

**ఇబ్రహీంపట్నం మే 09 (ప్రజామంటలు):** మండలం లోని మూలరాంపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. అలాగే వృక్షమాల అనే కార్యక్రమం చేయడం జరిగింది. మండల



స్పెషల్ ఆఫీసర్ శివాజీ మాట్లాడుతూ గోదావరి నది పరివాహక ప్రాంతం లో చెట్లు నాటుటకు ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్, తాహసిల్దార్ మహేశ్వర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభు, మండల పంచాయతీ అధికారి దొండ కృపాకర్, ఏపీవో వినోద్, టి ఏ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ప్రచారంతో కళ్లకు గంతలు!

కర్నాటక ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలు ఏ పార్టీకి ఓటేస్తారన్నది ..ఎవరిని గెలిపిస్తారన్నది 13న ఫలితాలతో తేలనుంది. ఇప్పుడక్కడ అధికారంలో ఉన్నది బీజెపీ మాత్రమే. కానీ గత మూడేళ్లుగా అవినీతిలో కూరుకుని పోయిన బొమ్మై ప్రభుత్వం మరోమారు అధికారం కోసం గట్టి ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో ప్రధాని మోడీ భరోస్మా.. సోషల్ మీడియా ప్రచారాలను ఉధృతం చేస్తోంది. దేశంలో మోడీని అవతారపురుషుడిగా కీర్తిస్తూ..గత పాలకులంతా పాపులుగా చిత్రీకరిస్తూ..బీజెపి సోషల్ మీడియా కోడై కూస్తోంది. సోషల్ మీడియాలో నిత్యం ప్రధాని నరేంద్ర మోడీ గురించి గొప్పలు బహిరంగ ప్రచారంలో ఉన్నాయి. ఆయన తుమ్మినా దగ్గినా అదో విజయంగా ప్రచారం సాగుతోంది. ఆయన అనేక విజయాలు సాధించినట్లు చెబుతున్నారు. మోడీ వచ్చిన తరవాత దేశం దశదిశ మారిందన్న ప్రచారం విపరీతంగా ఉంటోంది. అలాగే ఆయన మాత్రమే ఈ దేశాన్ని ఉద్ధరించాడన్న ప్రచారం జోరుగా సాగుతోంది. భారత్ కోసం పుట్టిన వరపుత్రుడని ప్రచారం చేస్తున్నారు. ఏ దేశం వెళ్లినా..ఏ దేశాధినేతతో మాట్లాడినా.. ఏదైనా శంకుస్థాపన చేసినా..ఏ ప్రారంభోత్సవం చేసినా ఆహో ఓహో అంటూ పుంఖానుపుంఖాలుగా ప్రచారాలు వస్తున్నాయి. కర్నాటకలో ఇది మరింత శృతి మించింది. నిజానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులకుప్పగా మార్చేసింది. గడిచిన 9 ఏండ్లలో ఏటా సగటున రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఫలితంగా 68 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో తీసుకొన్న అప్పుల కన్నా 9 ఏండ్ల మోదీ పాలనలో తీసుకొన్న అప్పులే ఎక్కువయ్యాయి. ఎడాపెడా అప్పులు చేసిన ఘనత నరేంద్ర మోదీదేనన్న విమర్శలు వ్యక్తమవు తున్నాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై పన్నులు, సెస్సుల రూపంలో ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఎంతసేపు ఆదానీ అంబానీలకు దోచిపెట్టడం, వారిని మరింత సంపన్నులుగా తీర్చిదిద్దే పనులు చేపట్టడం మినహా చేస్తున్న ఘనకార్యాలు ఏవీ లేవు. దేశవ్యాప్తంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సహా 18 మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.5 లక్షల కోట్ల అంచనా ఖర్చుతో పునాదిరాళ్లు తమ పేర్లతో వేసుకొన్నారు. వాటికి పెట్టుకొన్న గడువు కూడా తీరిపోయింది. ఒక్క తట్టెడు మట్టితీసిన పని కూడా జరగ లేదు. రూ.80 లక్షల కోట్ల అప్పుల సంగతి దేవుడెరుగు.. ఏటా రూ.3 లక్షల కోట్ల పెట్రో బాదుడుతోనే వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఏమయ్యాయంటే.. రాష్ట్రాల వ్యాట్ తగ్గించాలని సుద్దు చెబుతారు. దారుణం గా అప్పులు చేస్తున్న తీరు ఒక వైపు అయితే...జీఎస్టీ పేరుతో వసూళ్లు చేస్తున్న పన్నులు మరోవైపు గుట్టలు గా పెరుగుతున్నా సామాన్యులకు ఉపశమనం కలిగించే పని ఒక్కటంటే ఒక్కటి కూడా చేయడం లేదు.ఇలా వచ్చిన డబ్బును ఏం చేస్తున్నారని అడిగితే..గత ప్రభుత్వాలు చేసిన



అప్పులను తీర్చేస్తున్నామంటూ సామాజిక మాధ్యమాల్లో పుంఖానుపుంఖాలుగా ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ప్రచారంలో బీజెపి నేతలు ఆరితేరారు. మోడీ ప్రభుత్వం చేసిన 80 లక్షల కోట్ల అప్పుతో చేసిన ఘనకార్యాలేంటో బీజేపీ నేతలు చెప్పగలరా అంటే సమాధానం రాదు. ఇంతకీ ఏం జరిగిందో ఎక్కడా చర్చ జరగదు. బ్రహ్మాండంగా దేశాన్ని నడిపిస్తే దానిని పార్లమెంటులో చర్చించరు. రైతుల కోసం అంటూ ప్రవేశ పెట్టిన సాగు చట్టాలపై నా చర్చించరు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి రైతులను వంచించినా చర్చించరు. జీఎస్టీ పేరుతో వస్తున్న బాదుడుపైనా చర్చించరు. నిజానికి మోడీ అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో చర్చ అన్నది పక్కకు పోయింది. ఏ అంశమైనా సోషల్ మీడియా ప్రచారం తప్ప చట్టసభల్లో చర్చించరు. లక్షన్నర కోట్లకు పైగా జీఎస్టీ వసూళ్లు అమోఘం అంటున్నారు. నిజానికి అంతగా ముక్కుపిండి వసూలు చేస్తున్న తీరుపై చర్చించరు. జీఎస్టీతో ప్రజలు ఏ విధంగా పీల్చిపిప్పిచేయబడుతున్నారో చెప్పరు. చివరకు మనం పైసాపైసా కూడబెట్టుకుని చెమటోడ్చి సంపాదించిన డబ్బుతో హెల్త్ ఇన్సూరెన్స్, జీవిత బీమా చేయించుకున్నా..జీఎస్టీ పేరుతో బాదేస్తు న్నారు. దీనిపై చర్చించడం లేదు. ఇకపోతే సామాన్యుల సొంతింటి కల నెరవేరడం లేదు. నిర్మాణరంగం కుదేల య్యింది. వ్యవసాయరంగం కుదేలయ్యింది. ఆర్థికరంగం అంతకుమించి కుదేలయ్యింది. అయినా అదీ చర్చించరు. ఉద్యోగ ఉపాధి రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిపైనా సోషల్ మీడియాలో ప్రచారం జరగదు. ఎడాపెడా పెట్రో ధరలు పెంచుతూ పోతున్నారు.. దాని వల్ల కలుగుతున్న విపరిణామాలను చర్చించరు. గ్యాస్ ధరలు సామాన్యులకు భారంగా మారినా చర్చ చేయరు. అభూత కల్పనలను జోడించి చేస్తున్న చర్చల వల్ల బిజెపిని, మోడీ అతిగా చూపిస్తూ భారత్ బ్రహ్మాండం అంటూ చూపుతున్నారు.

ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. తిండిపెట్టే, దేశయువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా వ్యవసాయాన్ని చేసే ఆలోచన ఏదీ మోడీ బృందానికి లేదు. ప్రస్తుతం పెంచిన పన్నుల తో వచ్చిన డబ్బును గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు వాడుతున్నా మంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నది. ఈ నకిలీ వార్తలను దేశవ్యాప్తంగా గ్రామగ్రామానికి చేరేలా బీజేపీ ప్రచారం ముమ్మరం చేసింది. ప్రధానిగా నరేంద్రమోదీ 2014లో అధికారంలోకి రాకముందు కేంద్రం చేసిన మొత్తం అప్పు రూ.55.87 లక్షల కోట్లు.

ఈ లెక్కన ప్రతి నెల మోదీ ప్రభుత్వం తీసుకొన్న సగటు రుణం రూ.83,341 కోట్లు. 2014లో కేంద్రానికి వచ్చిన ఆదాయంలో పెట్రోల్, డీజిల్‌పై వచ్చిన పన్నుల వాటా 5.4 శాతంగా ఉండగా, 2020-21 నాటికి అది 12.2 శాతానికి పెరిగింది. నేడు ఒక్క వంటగ్యాస్ సిలిండర్‌కు పెడుతున్న ఖర్చుతో మోదీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు రెండు సిలిండర్లు వచ్చేవి. వస్తువుల ధరలు పెంపుతో కేంద్రం ఏటా రూ.3 లక్షల కోట్లను ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నా.. పట్టించుకోర్దన్న సూత్రాన్ని అవలంబిస్తు న్నారు. ఎదురుదాడి చేస్తున్నారు. రాష్ట్రాల్లో అభివృద్ధి అంతా తమ చలువేనని చాటుకుంటున్నారు. సిగ్గూఎగ్గూ లేకుండా ప్రజలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. దీనికి చరమగీతం పాడకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు దీనిని నిరసించాలి. ఎక్కడికక్కడ నిలదీయాలి. సోషల్ మీడియా విష ప్రచారాలను పసిగట్టాలి. ఎక్కడ కక్కడే ఎదురుదాడి ప్రారంభించాలి. తిప్పికొట్టాలి. అప్పుడే ప్రజలు విజయం సాధిస్తారు.

**నోట్: సాంకేతిక కారణాల వల్ల ఈ రోజు నేటి కథ ప్రచురించడం లేదు...**

# పెరిగిన వడ్డీలతో రుణగ్రహీతలపై భారం

ఇప్పటికే ధరల మోతతో కుదేలయిన సామాన్యులకు రిజర్వ్ బ్యాంకు సవరించిన రెపో రేటు పెంపు భారంగా మార బోతున్నది. గృహ,వాహన రుణాలు తడిసి మోపెడు అవు తున్నాయి. గృహరుణం వడ్డీ దాదాపు రూపాయికి చేరువలో ఉంది. దీంతో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు సైతం రుణ రేట్లను పెంచడం ప్రారంభించాయి. మొత్తంగా వడ్డీరేట్లు మరింత భారం అయ్యాయి. ఇప్పటికే కరోనా దెబ్బలతో విలవిల్లాడు తున్న జనానికి




కొత్త వాయింపులు మొదలయ్యాయి. ప్రైవేటురంగ గృహ రుణాల దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ తన బెంచ్‌మార్క్ లెండింగ్ అంటే రుణాలు రేట్లను పెంచేసింది. దీంతో రుణ గ్రహీతలపై ఈ మేరకు అదనపు భారం పడుతోంది. ప్రభుత్వరంగ ఇండియన్ బ్యాంకు సైతం రేట్లను పెంచేసింది. దీనికంటే ముందు ఐసీఐసీఐ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయాలు ప్రకటించడాన్ని గమనించాలి. రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్ (ఆర్‌పీఎల్‌ఆర్)ను గృహ రుణాలపై 30 బేసిస్ పాయింట్లు పెంచినట్టు హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ తెలిపింది. హెచ్‌డీఎఫ్‌సీ తన రుణాలకు మూడు నెలల సైకిల్‌ను అమలు చేస్తుంటుంది. అంటే ప్రతి మూడు నెలలకు ఒకసారి రుణాలపై రేట్లు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సవరణకు గురవుతుంటాయి. ఇండియన్ బ్యాంకు రెపో అనుసంధానిత లెండింగ్ రేటును పెంచుతున్నట్టు ప్రకటిం చింది. ఇప్పటికే ఉన్న రుణాలపైనా సవరింపులు వర్తిస్తాయి. దీంతో రుణగ్రహీతలపై మరింత భారం పడనుంది. ప్రధా నంగా మధ్య తరగగతి, ఉద్యోగులకు వాహన, గృహరుణాలు భారంగా మారాయి. ఇదిలావుంటే బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ కాకుండా ఉండిపోయిన డిపాజిట్ల పరిష్కారానికి నిర్దిష్ట కాలపరిమితితో కూడిన ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆర్థిక స్థిరత్వ, అభివృద్ధి మండలి (ఎఫ్‌ఎస్‌డీసీ) ఆదేశించింది. ప్రత్యేకించి నామినీ వివరాలు అందుబాటులో ఉన్న అన్ని కేసుల్లో నూ ఆ సొమ్ము వారికి అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్ట నున్నట్టు కేంద్ర బడ్జెట్లోనే ప్రస్తావించారు. నామినీలు లేని కేసుల్లో కూడా అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను డిపాజిటర్లు, లబ్దిదారులు గుర్తిం చేందుకు వీలుగా రూపొందిస్తున్న సెంట్రలైజ్డ్ పోర్టల్ త్వరలోనే సిద్ధం అవుతుందని ఆర్‌బీఐ తెలిపిందని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివరి నాటికి 10 సంవత్సరాలు, ఆ పైబడి ఆపరేట్ చేయని ఖాతాల్లోని రూ.35,000 కోట్ల విలువ గల క్లెయిమ్ కాని డిపాజిట్లలోని సొమ్మును ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆర్‌బీఐకి బదిలీ చేసారు.

## నిస్వార్థ యోధుడు..
# గోపాలకృష్ణ గోఖలే!

దేశం కోసం ప్రాణాల్ని సైతం లెక్క చేయకుండా ఉద్యమాలకి ఊపిరి పోసిన ఎందరో సమరయోధుల్లో గోపాల కృష్ణ గోఖలే ఒకరు. నేటి తరంలో చాలామంది ఈ పేరు కూడా విని ఉండరు. కానీ, ఆయన నాయకత్వ పటిమ గురించి ఒక్కసారి చదివితే ఖచ్చితంగా మర్చిపోరు. జాతిపితగా నేటికీ అందరి మన్ననలు పొందుతున్న మహాత్మ గాంధీజీ గోఖలేని తన గురువుగా అభివర్ణించారంటే గోఖలే వ్యక్తిత్వం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.. మే9 మహానుభావుడి జన్మదినం సందర్భంగా ఆయన గురించి చరిత్ర చెప్పిన కొన్ని నిజాలు తెలుసుకుందాం..1866 మే 9వ తేదీన ఓ సాధారణ బ్రాహ్మణుల కుటుంబంలో జన్మించారు గోఖలే. ఆయన స్వగ్రామం మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా గుహాగర్ తాలూకా కొట్లూక్ గ్రామం. ఆస్థిపాస్తులు పెద్దగా లేకపోయినా అప్పట్లోనే గోఖలేకి ఆంగ్ల విద్యని చెప్పించారు ఆయన తల్లితండ్రులు. దేశంలో మొట్టమొదట ఆంగ్ల విద్యని అభ్యసించిన భారతీయుల్లో గోఖలే ఒకరు. ఆయన చదువుల్లో రాణించి ఆంగ్ల భాషపై పట్టు సంపాదించడంతో బ్రిటిష్ ప్రభుత్వ ఉద్యోగిగా నియమితు డయ్యాడు. నేర్చుకున్న విద్య



ఆయన ఆలోచనల్లో కొత్త ఒరవడిని తీసుకొచ్చింది. రాజకీయాలలో పాల్గొనటానికి నమ్మకస్తుడైన వ్యక్తి కోసం ఎదురు చూస్తున్న జస్టిస్ మహాదేవ్ రానడేకి గోఖలే పరిచయమయ్యాడు. గోఖలేకి రాజకీయాల పట్ల ఉన్న ఆసక్తి, పట్టుదల గమనించిన రానడే గోఖలేని శిష్యుడిగా చేసుకున్నాడు.రానడే స్థాపించిన 'పూనా సార్వజనిక్' సభ నిర్వహించే పత్రికా సంపాదకుడిగా గోఖలేకి బాధ్యతలు అప్పగించి చిన్న వయసులోనే రాజకీయ జీవితానికి నాంది పలికారు. విద్య ద్వారానే భారతీయులు అభివృద్ధి చెందగలరని అభిప్రాయపడి జనాలను చైతన్యపరచడం మొదలు పెట్టాడు. 1904లో నౌరోజీ పిలుపునిచ్చిన స్వపరిపాలనకు మద్దతుగా గోఖలే తన గొంతు కలిపాడు. వాడవాడలా తిరుగుతూ తన ఉపన్యాసాలతో ప్రజలను చైతన్య వంతులుగా చేశాడు. నౌరోజీ విదేశాలకు వెళ్ళి అక్కడి ప్రభుత్వాలకు భారతదేశ గోడు వినిపించేలా చేసేవాడు. దేశంలో గోఖలే, విదేశాల్లో నౌరోజీ ఎంతో కృషి చేసి, సభలు జరిగిన ప్రతులను ప్రభుత్వానికి అందేలా చేసేవారు.వీరి ఇరువురి వాణి విద్యావంతుల్ని ప్రభావితం చేసింది కానీ, చదువులేని వారికి చేరేది కాదు. బ్రిటీష్ ప్రభుత్వ కమిషన్‌లో మాట్లాడే అర్హత సంపాదించుకున్నాడు. ఒక గొప్ప సామాజిక, సాంఘిక, రాజకీయవేత్తగా ఆయన పోరాడి, చివరికి ఆయన జీవితం రాజకీయ చదరంగంలోనే ముగిసింది. 1915వ సంవత్సరంలో ఫిబ్రవరి 19న గోఖలే తన తుదిశ్వాస విడిచారు. దేశం కోసం ధైర్యంగా, నిజాయితీగా ముందడుగు వేసిన మహానుభావుడిని స్మరించుకోవడం భారతీయులుగా మన కనీస ధర్మం.

# మే 10... సిపాయిల తిరుగుబాటు ప్రారంభ దినం

## ప్రథమ స్వాతంత్ర్య సమర చారిత్రక నేపథ్యం...

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది.



ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.1857 మే 10 న మీరట్‌లో సిపాయీలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగు బాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో ముగిసింది.

హత్యలకు పాల్పడిన వారికి తప్ప తిరుగు బాటులో పాల్గొన్న మిగతా వారందరికీ బ్రిటిషు ప్రభుత్వం 1858 నవంబరు 1 న క్షమాభిక్ష మంజూరు చేసింది. యుద్ధం ముగిసినట్లు ప్రకటించినది మాత్రం 1859 జూలై 8నే.

## తిరుగుబాటుకు ముఖ్య కారణం...

1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫిల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు.

అయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి.

1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు.

1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది. ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. జూన్ 20న గ్వాలియర్లో చివరి ముఖ్య పోరాటం జరిగింది. ఈ పోరాటంలో రాణీ లక్ష్మీబాయి మరణించింది. అయితే చెదురు ముదురు పోరాటాలు 1859 లో తిరుగుబాటు దారులను పూర్తిగా అణచివేసే వరకూ జరిగాయి. నానా సాహిబ్, రావ్ సాహిబ్ పరివారము, తాంతియాతోపే, రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి, కున్వర్సింగ్, బీహారులోని రాజపుత్రనాయకుడైన జగదీష్ పూర్, ప్రాణ్ సుఖ్ యాదవ్ మరియూ రెవారి తదితరులు బ్రిటిష్ వారిని ఎదిరించారు.

1857 తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య మలుపు. బ్రిటిషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దుచేసి విక్టోరియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రాయిని నియ మించారు. ఈవిధంగా భారత దేశం నేరుగా బ్రిటిషు పాలనలోకి రావ డానికి తిరుగుబాటు కారణ భూత మయింది..



-ఆర్కె సంగనభట్ల
9440595494

# కార్పొరేట్ల కోసం దిగుమతులు!

చైనా నుంచి తమ ఆర్థిక వ్యవస్థను విడగొట్టుకోవాలని కోరుకోవటంలేదని అమెరికా వాణిజ్య ప్రతినిధి కాథరీన్ తాయి 2023 ఏప్రిల్ 20న జపాన్ రాజధాని టోకియోలో చెప్పారు. 2022-23లో చైనా నుంచి మన దిగుమతులు 4.16 శాతం పెరగ్గా, ఎగుమతులు 28 శాతం తగ్గినట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రాథమిక సమాచారం వెల్లడించింది. 2022లో చైనా భారత్ వాణిజ్య లావాదేవీలు 136 బిలియన్ డాలర్లు కాగా, చైనా ఎగుమతులు 118, భారత్ ఎగుమతులు 18 బి.డాలర్ల చొప్పున ఉన్నట్లు ముంబైలోని చైనా కాన్సులేట్ జనరల్ కాంగ్ షియాన్ హువా ఏప్రిల్ 18న ముంబైలో చెప్పాడు. మరో వైపు మన దేశ ప్రధాన వాణిజ్య భాగస్వామిగా అమెరికా తయారైందని, లావాదేవీల విలువ 128 బి.డాలర్లని మరొకవార్త. ఆర్థిక రంగంలో భారత్ ఎలా చైనాను వెనక్కు నెడుతున్నదో చూడండి అంటూ ఒక విశ్లేషణ. మన ఇరుగుపొరుగు దేశాలతో 115 బి.డాలర్ల సరిహద్దు వాణిజ్య లావాదేవీలు జరిపేందుకు అవకాశం ఉన్నప్పటికీ 2021లో కేవలం 2.8 బి.డాలర్ల మేరకే జరిగిందని, పదిహేడు రాష్ట్రాలు సరిహద్దుల్లో ఉన్నప్పటికీ తొమ్మిది మాత్రమే చురుకుగాలావాదేవీలు జరిపినట్లు మరొక విశ్లేషణ.

ఇవన్నీ వారం, పది రోజుల్లో వచ్చినవే. గత తొమ్మిది సంవత్సరాలలో నరేంద్ర మోడీ సర్కార్ సాధించినట్లు చెబుతున్న విజయాల మాలలో వీటిని ఎక్కడ అమర్చుతారో తెలియదు. ఉట్టికి ఎగరలేని వారు నేరుగా స్వర్గానికి ఎగురుతామని చెప్పినట్లుగా ఇరుగు పొరుగు దేశాలతో సరిహద్దు వాణిజ్య లావాదేవీలు జరపలేని స్థితిలో చైనాను వెనక్కు నెట్టేసి ప్రపంచ ఫ్యాక్టరీగా మన దేశాన్ని మార్చుతామంటే నమ్మేదెలా ? సరిహద్దు లావాదేవీలు భద్రతాపరమైన కారణాలతో జరపటం లేదని చెబుతున్నారు. ఇతర అంశాలతో పాటు విదేశాలు, స్వదేశంలో ఉన్న ఉగ్రవాదుల వెన్ను విరిచేందుకు పెద్ద నోట్ల రద్దుకు చెప్పిన కారణం ఒకటని గుర్తుకు తెచ్చుకోవాలి. అదే విధంగా దేశం సురక్షిత హస్తం చేతుల్లో ఉందని కూడా చెప్పుకున్న సంగతి తెలిసిందే. అలాంటపుడు తగిన జాగ్రత్తలు తీసుకొని లావాదేవీలను ఎందుకు జరపటం లేదు? చైనాకు ఇరుగు పొరుగు దేశాలతో అన్నీ విభేదాలే అని చెబుతున్నవారు మన దేశం కూడా అదే స్థితిలో ఉన్నట్లు ఈ పరిస్థితి చెప్పటం లేదా? చైనానుంచి నేరుగా దిగుమతులు చేసుకొంటే లేని భద్రతా అంశం సరిహద్దుల్లో లావాదేవీలకు ఎందుకు చెబుతున్నట్లు? సరిహద్దు లావాదేవీలు ఆ ప్రాంతంలో ఉన్న పౌరుల ఆర్థిక వృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిసిందే.

ఇక్కడొక అంశాన్ని చెప్పాలి. లడక్ గాల్వాన్ ఉదంతం తరువాత చైనా వస్తు బహిష్కరణ గురించి నానాయాగీ చేసిన కాషాయ దళాలు, వాటి సమర్థకులు ఇప్పుడు కొత్త పాట పాడుతున్నారు. ఎగుమతులు, దిగుమతులను ఆయుధాలుగా మార్చుకోవాలన్న అమెరికా డోనాల్డ్ ట్రంప్ స్పూర్తి తప్ప ఈ తొలి ఉద్రేకం వెనుక మరేమీలేదు. పోనీ దానికి కట్టుబడి ఉన్నారా అంటే అదీ లేదు,తన రికార్డులను తానే మోడీ బద్దలు కొడుతున్నారు. చైనా వస్తు బహిష్కరణ అని దుస్తులు చించుకున్నవారే సరిహద్దు వివాదాలకు, వాణిజ్య లావాదేవీలకు లంకె పెడతారేమిటని ఎదురు దాడికి దిగుతున్నారు. ఇదే దేశభక్తులు, వీరి పూర్వీకులు చైనాతో వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలన్న వైఖరిని చెప్పినందుకు సిపిఐ (ఎం) నేతలను దేశద్రోహులుగా చిత్రించారు. ఇప్పటికీ అదే దాడి చేస్తున్నారు. 1960 దశకంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వారిని జైళ్లలో పెట్టిన సంగతిని కూడా మరచిపోరాదు. నరేంద్ర మోడీతో చెట్టపట్టాలు వేసుకొని కౌగిలింతలతో తిరిగిన డోనాల్డ్ ట్రంప్ 2018లో చైనాతో వాణిజ్యపోరుకు తెర తీశాడు. ఐదేండ్ల తరువాత వెనక్కు తిరిగి చూస్తే అమెరికా ఎన్ని బెదిరింపులకు దిగినా, మరొకటి చేసినా చైనా ఒక్క అంగుళం కూడా వెనక్కు తగ్గలేదు. పీటర్సన్ సంస్థ విశ్లేషకులు చెప్పిన అంశాలను చూస్తే చెరువు మీద అలిగినవాడి మాదిరి అమెరికా పరిస్థితి



మారింది.దాని పరిస్థితే అలా ఉంటే మన నరేంద్ర మోడీ ఏలుబడి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఆత్మనిర్భరతలో భాగంగా ఓకల్ ఫర్ లోకల్ (స్థానిక వస్తువులనే వాడండి), మేకిన్ ఇండియా (భారత్‌లో ఉత్పత్తి చేయండి), మేడిన్ ఇండియా(భారత తయారీ) ఇలా ఇచ్చిన పిలుపులు ఎంత మేరకు ఫలించిందీ ఎప్పుడైనా జనానికి చెప్పారా ? అమెరికా తాజాగా విడుదల చేసిన సమాచారం ప్రకారం 2022లో అమెరికా ఎగుమతులు మరింతగా తగ్గినట్లు, దాని పోటీదారులు చైనా మార్కెట్లో వస్తువులను అమ్ముకుంటున్నట్లు తేలిందని, అమెరికా ఎగుమతులైన ఆటో మొబైల్స్, బోయింగ్ విమానాలు అదృశ్యమైనట్లు పీటర్సన్ విశ్లేషణ పేర్కొన్నది. సెమీకండక్టర్ల ఎగుమతి విధానం కారణంగా వాటి ఎగుమతి తగ్గింది, కరోనా కాలంలో తగ్గిన సేవల ఎగుమతులు అంతకు పూర్వపు స్థాయికి ఇంకా చేరుకోలేదు. చైనాకు అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగినా చైనా మార్కెట్ మీద ఎక్కువగా ఆధారపడిన అమెరికాకు ఆందోళనకర సూచనలు వెలువడ్డాయి. చైనా ఇతర దేశాల నుంచి దిగుమతులకు పూనుకున్నట్లు పీటర్సన్ పేర్కొన్నది. ఎగుమతులు, దిగుమతులను ఆయుధాలుగా మార్చినం దున ఎవరికి వారు జాగ్రత్తలు పడుతున్నారు. రాజీ మార్గంగా రెండు సంవత్సరాల్లో అమె రికా నుంచి 200 బి.డాలర్ల మేరకు అదనంగా కొనుగోలు చేస్తామని 2020 జనవరిలో చైనా అంగీకరిం చినా వివిధ కారణాలతో ఆ మేరకు దిగుమతులు జరగలేదు.

చైనా వస్తువులు నాసిరకమని, కరోనా నిరోధ వ్యాక్సిన్లు పని చేయలేదని ప్రచారం చేసిన వారి గురించి తెలిసిందే. ఇప్పుడు అమెరికా గతం కంటే ఎక్కువగా చైనా ఔషధాల మీద ఆధారపడుతోంది. గడచిన ఐదు సంవత్సరాల్లో రెండు దేశాల మధ్య మొత్తం లావాదేవీల్లో ఔషధాల వాటా విలువ 0.6 నుంచి 3 శాతానికి పెరిగింది. అమెరికా 10.2 బి.డాలర్ల విలువ గలవి దిగుమతి చేసుకుంటే చైనా కాన్సర్, యాంటీబయటిక్స్ వంటి ఆధునిక ఔషధాలను 9.3 బి. డాలర్ల మేర దిగుమతి చేసుకుంది. అమెరికా చేసుకుంటున్న మొత్తం ఔషధ దిగుమతుల్లో ఐర్లండ్ 19.8, జర్మనీ 10.8, స్విట్జర్లాండ్ 10.7 చైనా నుంచి 6 శాతం ఉన్నాయి. రెండు సంవత్సరాల్లో చైనా వాటా 2.5 శాతం నుంచి పెరిగింది. అమెరికా నుంచి చైనా చేసుకుంటున్న ఔషధాల దిగుమతులు కూడా అదే విధంగా పెరిగాయి. ఇతర వస్తువులు, సేవల అంశంలో భద్రత అంశాన్ని ముందుకు తెస్తున్న అమెరికా ఔషధాల గురించి మౌనంగా ఉంది. ఇలాంటి కొన్ని అవసరాల రీత్యా చైనా నుంచి తాము పూర్తిగా ఆర్థిక సంబంధాలను విడగొట్టుకోవటం లేదని అమెరికా వాణిజ్య ప్రతినిధి కాథరీన్ తాయి చెప్పారన్నది స్పష్టం.

చైనా వస్తువులను బహిష్కరించి దానికి బుద్ధి చెప్పాలన్న కాషాయ దళాల గోడు నరేంద్ర మోడీ పట్టించుకోవటం లేదు. ఎందుకంటే ఎన్నికల్లో ఖర్చు పెట్టేందుకు అవసర మైన నిధులు రావాలన్నా, అధికారాన్ని నిలుపుకోవాలన్నా కార్పొరేట్ల మద్దతు అవసరం.

# ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై కూతురు ఫోర్జరీ కేసు

## తన భూమిని మార్చారని ఉప్పల్‌లో ఫిర్యాదు

## తమ కుటుంబంలో కొందరు చిచ్చు పెట్టారన్న ఎమ్మెల్యే

**జనగామ,మే9,(ప్రజా మంటలు):** ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిపై ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఆయన కుమార్తె తుల్జా భవాని రెడ్డి ఈ కేసు పెట్టడం సంచలనంగా మారింది. సిద్దిపేట జిల్లా చేర్యాలలో తన సంతకాన్ని ఫోర్జరీ చేసి, ఎకరా ఇరవై గుంటల భూమిని తన పేరు మీద తీకుసున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎప్పటి నుంచో ఈ భూమిపై తీవ్ర వివాదం నడుస్తోంది. చెరువు భూమిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేశారంటూ విపక్షాలు ఆరోపించాయి. అంతేకాకుండా పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా నిర్వహించాయి. అయితే ఇదే విషయమై తాజాగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కుమార్తె తుల్జా భవాని రెడ్డి ఫిర్యాదు చేయడంతో ఈ భూవివాదం మరోసారి తెరపైకి వచ్చింది. భవాని రెడ్డి ఫిర్యాదుపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. తన కూతురు తనపైనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంపై ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి స్పందించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ప్రత్యర్థులు కావాలనే కుట్ర పన్ని తమ కుటుంబంలో చిచ్చులు పెట్టాలని చూస్తున్నారని ముత్తిరెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. చేర్యాలలోని సర్వే నంబర్ 1402లో 1200 గజాల స్థలం తన కూతురు పేరుపై రిజిస్టర్ చేసిందని.. ఇందులో ఎలాంటి ఫోర్జరీ లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. హైదరాబాద్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తన కూతురు పేరు మీద 125 నుండి 150 గజాల స్థలం ఉందని.. అందులోనూ ఎలాంటి ఫోర్జరీ లేదని చెప్పుకొచ్చారు. కిరాయి నామా దస్తావేజు తనకు తెలియకుండా తన కుమారుడు మార్చారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వెల్లడించారు.వివాదాలకు కేరాఫ్ అడ్రస్ మారారు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. ఖాళీ జాగా కనిపిస్తే ముత్తిరెడ్డి కబ్జా చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. నోటి దురుసుతనం, వ్యవహార శైలితో అటు నియోజకవర్గంలోనూ ఇటు బయట కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు ముత్తిరెడ్డి. యశ్వంతపూర్ లో బతుకమ్మ కుంట 6 ఎకరాల భూమిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఆక్రమించారని గతంలో హైకోర్టుకు వెళ్లారు మాజీ సర్పంచ్. బతుకమ్మకుంట భూఆక్రమణపై అప్పటి కలెక్టర్ దేవసేనతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి గొడవ కూడా జరిగింది. నర్మెట్ట మండలం హన్మంతపూర్ శివారులో ప్రభుత్వ భూమి 70 ఎకరాలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయి. చేర్యాల మండల కేంద్రంలోని అంగడి స్థలం ఎకరం 20 గుంటలను ఆక్రమించి ముత్తిరెడ్డి ప్రహారీ నిర్మించారని విమర్శలు వచ్చాయి. ఇదే విషయంపై గతంలో అఖిలపక్షం ఆందోళనకు దిగి చేర్యాల బంద్ కు పిలుపునిచ్చింది. గొల్ల కురుమలు జీవనోపాధి కోసం కొనుగోలు చేసిన భూమిని కూడా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వదల్లేదని ఆరోపణలు ఉన్నాయి.




# బెంగళూరులో అకాల వర్షం

## నగరంలో పలుచోట్ల జలమయం

**బెంగళూరు,మే9,(ప్రజా మంటలు):** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కి ఒక రోజే మిగిలి ఉండగా, సోమవారం కురిసిన వర్షాలు నగరాన్ని ముంచెత్తాయి. దీంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. దక్షిణ బెంగళూరులోని హోసకెరెహల్లి సరస్సు వెనక ఉన్న పుష్పగిరి లేఅవుట్ మునిగిపోయింది. బీబీఎంపీ మురుగు కాలువ విభాగం చేపట్టిన అసంపూర్తి పనులే భారీ వరదలకు దారి తీశాయి. కొన్ని నెలల క్రితమే లేఅవుట్‌కు సమీపంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మధ్యలో వదిలేశాడు. దీంతో వర్షానికి ఆ ప్రాంతం మొత్తం వరదమయమైంది. తర్వాత అధికారులు వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నామని అధికారులు తెలిపారు. లేఅవుట్‌తో పాటు, దత్తాత్రేయ దేవాలయం వెనక ఉన్న రెండు ఇళ్లు, గిరినగర్‌లోని మరో ఇంట్లోకి వర్షపు నీరు చేరింది.కదిరేనహల్లి మెయిన్ రోడ్డు , నమ్మ మెట్రో స్టేషన్ బయట నీరు నిలిచిపోయింది . శాంతినగర్‌లో చెట్టు కొమ్మ రోడ్డుపై పడటంతో ట్రాఫిక్ ఆగిపోయింది. బసవనగుడిలోని శ్రీనివాసనగర్‌లో చెట్టు కూలింది.

# కర్నాకట ఎన్నికలతో సరిహద్దుల్లో మద్యం బంద్

**చెన్నై,మే9,(ప్రజా మంటలు):** పొరుగున కర్ణాటక రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దుల్లో రెండు రోజులపాటు మద్యం విక్రయాలను బంద్ చేయాలని హోసూరు కలెక్టర్ దీపక్‌జాకబ్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో హోసూరు సమీపంలో నకిలీ మద్యం తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. నకిలీ మద్యం 150 లీటర్లను ధ్వంసం చేశారు. సమాచారం మేరకు హోసూరు ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ పంకజం ఆధ్వర్యంల్లో బత్తలపల్లి అటవీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు నాటు సారా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. శాంతాపురం గ్రామానికి చెందిన మురుగన్(53), వేపనహల్ళి కొండనాయకనపల్లి గ్రామానికి చెందిన మునియప్పన్ (37)అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.




# ఐకేపీ వీఓఏల ధర్నా

## ధాన్యం సేకరణలో ఇబ్బందులు

**కరీంనగర్,మే9,(ప్రజా మంటలు):** కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఐకేపీ వీఓఏల ధర్నా దిగారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలన్న డిమాండ్‌తో మంగళవారం నుంచి ఐకేపీ వీఓఏలు నిరవధిక సమ్మె చేపట్టారు. ప్రస్తుతం రూ.3 వేల 900 వందలు మాత్రమే గౌరవ వేతనం ఇస్తూ.. తమతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వీఓఏ ఆరోపిస్తున్నారు. అయితే వీఓఏల సమ్మెతో ధాన్యం కొనుగోళ్లపై ప్రభావం పడనుంది. సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి.. రూ.10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని వీవోఏలు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న నెలకు కేవలం రూ.3,900 జీతం ఇస్తూ 30 రకాల పనులను చేయిస్తూ తీవ్ర శ్రమ దోపిడీకి పాల్పడుతుందన్నారని వీవోఏలు విమర్శించారు.

# జెపిఎస్‌లకు ఎమ్మెల్యే సీతక్క మద్దతు

## వారి సర్వీసులు రెగ్యులర్ చేయాలని డిమాండ్

**ములుగు,మే9,(ప్రజా మంటలు):** నాలుగేండ్ల సర్వీసు పూర్తి చేసుకున్న తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ సెక్రటరీలు జేపీఎస్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రటరీ (ఓపీఎస్)ల ఆందోళనకు ములుగు ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపారు. వారి సమస్యలు పరిష్కరించారు. బెదిరింపు



ధోరణి సరికాదన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం.. ఉద్యోగ కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా పర్మినెంట్ ఉద్యోగులుగా చేయకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. జూనియర్ కార్యదర్శుల డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని వెల్లడించారు. మరోవైపు విధుల్లో చేరకుంటే టర్మినేట్ చేస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం హెచ్చరిక జారీ చేసింది. అయినా జేపీఎస్ వెనక్కి తగ్గేది లేదంటున్నారు.. ఏప్రిల్ 28 నుంచి సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్షలు కొన్నసాగుతున్నాయి. ఇందులో భాగంగా ములుగు జిల్లాలో జేపీఎస్ లు దీక్షలు చేపట్టి నిరసన తెలుపుతున్నారు. తమను రెగ్యులర్ చేసే వరకు విధులను బహిష్కరించి..ఆందోళనలు కొనసాగిస్తామని జేపీఎస్‌లు డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు ములుగు ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ తన హామీని నిలుపుకోవాలన్నారు.

# జూలై9న మహంకాళి బోనాలు

## మంత్రి శ్రీనివాస యాదవ్ వెల్లడి

**హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు):** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలకు ముహూర్తం ఖరారు అయింది. మహంకాళి బోనాలను జులై 9వ తేదీన నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. జులై 10న రంగం భవిష్య వాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా మంత్రి తలసాని పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు. రష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల విశిష్టతను రాష్ట్ర ప్రభుత్వం నలుదిక్కులా చాటిందని అన్నారు.



బోనాల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పదేళ్ల తరవాత వచ్చిన తండ్రికి గుండెకోత

## రోడ్డు ప్రమాదంలో కొడుకు మృత్యువాత

**జగిత్యాల,మే9,(ప్రజా మంటలు):** ఓ తండ్రి ఉపాధి నిమిత్తం పదేండ్ల క్రితం గల్ఫ్‌కు వెళ్లాక తిరిగి వచ్చాక..తీరని విషాదం ఎదుర్కొన్నాడు. గల్ఫ్‌కు వెళ్లిన సమయంలో అప్పుడు అతని కుమారుడి వయసు రెండేండ్లు. పదేండ్ల నుంచి గల్ఫ్‌లోనే ఉంటున్న తండ్రి.. సోమవారమే జగిత్యాలకు వచ్చాడు. ఇక పిల్లలను చూసిన తండ్రి మురిసిపోయాడు. కానీ ఆ మురిపెం క్షణాల్లోనే ఆవిరైపోయింది. మంచినీళ్లు తీసుకొస్తానని ఇంటి నుంచి బయల్దేరిన కుమారుడు రోడ్డుప్రమాదంలో చనిపోయాడు.జగిత్యాల పట్టణంలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తీక్(12) ఉన్నారు. అయితే శివకార్తీక్‌కు రెండేండ్ల వయసున్నప్పుడు మోహన్ ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లాడు. ఇక అప్పట్నుంచి ఫోన్‌లోనే పిల్లల బాగోగులు తెలుసుకుంటూ ఉండేవాడు. పదేండ్ల తర్వాత సోమవారం హైదరాబాద్‌కు వచ్చాడు. దీంతో భార్య, పిల్లలు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి, మోహన్‌ను ఇంటికి తీసుకొచ్చారు. తమ ఇంట్లో తాగునీరు అయిపోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ యాక్టివాపై వెళ్లాడు. బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయాడు. మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు కన్నీరు మున్నీర య్యారు. శివకార్తీక్ ఐదో తరగతి చదువుతున్నాడు.

# భారత్‌కు తప్పిన మోచా తుపాన్ గండం

## బంగ్లా మయన్మార్ తీరం వైపు కదలిక

**న్యూఢిల్లీ,మే9,(ప్రజా మంటలు):** భారత్‌కు మోచా తుపాను గండం తప్పింది. మోచా తుపాను దిశను మార్చు కున్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మయన్మార్, బంగ్లాదేశ్ వైపు మోచా తుపాను కదులు తున్నట్లు ఐఎండీ ప్రకటించింది. గంటకు 148 కిలో మీటర్ల వేగంతో తీవ్రమైన తుపానుగా మారే అవకాశం ఉందని పేర్కొంది. మే 14న బంగ్లాదేశ్-మయన్మార్ తీరాల్లో మోచా తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకుని మంగళవారం తెల్లవారుజామున అల్పపీడనం ఏర్పడింది. ఇది మే 9వ తేదీ సాయంత్రం వరకు బలపడి తీవ్ర అల్పపీడనంగా మారుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆ తర్వాత మోచా తుపానుగా మారనుందని పేర్కొంది. ఈ అల్పపీడనం ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా బలపడుతూ మే 12వ తేదీ శుక్రవారం నాటికి అతి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. అల్పపీడనం బుధవారం ఆగ్నేయ బంగాళాఖాతం..తూర్పు మధ్య బంగాళాఖాతం, అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాలపై మోచా తుపాను ప్రభావం ఉండనుంది ఐఎండీ ప్రకటించింది. మే 11 వరకు ఉత్తర వాయువ్య



దిశగా కదిలే ఛాన్సుందని పేర్కొంది. ఇది పుంజుకుని ఉత్తర ఈశాన్య దిశగా బంగ్లాదేశ్, మయన్మార్ తీరాల వైపు మే 12 వరకు వెళ్లే అవకాశం ఉందని వెల్లడించింది.

మోచా తుపాను ప్రభావంతో 9వ తేదీ నుంచి 11 తేదీ వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. 45 నుంచి 55 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ప్రకటించింది. మే9వ తేదీ సాయంత్రం నుంచి 50 కిలో మీటర్ల నుంచి 70 కిలో మీటర్ల వేగంతో ..మే 10, 11వ తేదీల్లో 55 నుంచి 75 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మే 12, 13వ తేదీల్లో గాలుల వేగం 100 నుంచి 110 కిలో మీటర్లు ఉండొచ్చని అంచాన వేసింది.

# రసాయనాలతో మామిడి పళ్ల పక్వం

## దాడిచేసి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు):** రసాయనాలతో మామడి పళ్లను మగ్గపెడుతున్న గోడౌన్‌పై పోలీసులు దాడి చేశారు. ఫతేనగర్‌లో ఎస్‌వోటి పోలీసులు దాడులు నిర్వహించారు. మామిడి కాయలను కాల్షియం కార్బైడ్ రసాయనాలతో పండ్లుగా మారుస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదకర రసాయనం ద్వారా పండు రంగు మారేలా, పండేలా చేయడానికి కాల్షియం కార్బైడ్‌ను ఉపాయోగించినట్లు వెల్లడించారు. శక్తి రాజు అనే వ్యాపారి గోదాంలో 50 కిలోల కార్బైడ్, 960 కిలోల మామిడి పండ్లు -స్వాక్షి సీజ్ చేశారు. కాల్షియం కార్బైడ్‌తో పండిన మామిడి పండ్లను తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందంటుని వైద్యులు అంటున్నారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# ప్రభుత్వ నోటీసులు బేఖాతర్

## ఆందోళన విరమించని కార్యదర్శులు

## నిబంధనల మేరకు రెగ్యులరైజ్‌కు డిమాండ్

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఈటెల రాజేందర్

**హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు):** రాష్ట్ర ప్రభుత్వంతో అమితుమీ తేల్చుకునేందుకు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె కొనసాగించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల లోగా సమ్మె విరమించాలని.. విధుల్లో చేరాలంటూ కేసీఆర్ ప్రభుత్వం డెడ్ లైన్ పెట్టింది. లేకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని వార్నింగ్ ఇచ్చింది. అయితే గడువు ముగిసినా సాయంత్రం 5 గంటల వరకు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మె విరమించలేదు. విధుల్లో చేరలేదు. ఉద్యోగం నుంచి తొలగిస్తామన్న బెదిరింపులకు సైతం లెక్కచేయకుండా సమ్మె కొనసాగించారు. డిమాండ్లు పరిష్కరించే వరకు ఎట్టి పరిస్థితిల్లోనూ.. సమ్మె విరమించేది లేదని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు స్పష్టం చేసారు. తాము సమ్మె చేయడం లేదని, తమ సర్వీసులను నిబంధనల మేరకు రెగ్యులరైజ్ చేయాలని,జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని సిఎం కెసిఆర్‌ను కోరారు.

గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబెషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను అందరినీ ఏళాలుగా ప్రమోట్ చేస్తూ.. పని చేసిన కాలాన్ని ప్రొబెషనరీ పిరియడ్లో భాగంగా పరిగణించి, వారిని కూడా రెగ్యూలర్ చేయాలన్నారు. వీరి సమ్మెకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దు ప్రకటించాయి. వీరిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశాయి. వీరికి మద్దతుగా నిలవాలని బిజెపి అద్యక్షుడు బండి సంజయ్ పార్టీ కేడర్‌ను కోరారు. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు లేఖ రాశారు.

ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియామక పత్రాలు పొందిన గ్రామ కార్యదర్శులకు 3 సంవత్సరాలు ప్రొబేషన్ పెట్టారని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు తగ్గించమని కోరితే 4 ఏళ్లకు పెంచారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బెదిరిస్తున్నారని ఈటల రాజేందర్ ఆరోపించారు. సీఎం కేసీఆర్ చక్రవర్తి ఏం కాదని విమర్శించారు. అలాగే ఆయన తన సొంత సంపాదనను గ్రామ కార్యదర్శులకు ఇవ్వట్లేదని మండిపడ్డారు. ఉద్యోగాలు పర్మినెంట్ చేయమని అడుగుతుంటే గ్రామ కార్యదర్శులను వేధించడం దారుణం అన్నారు. ఆర్టీసీ కార్మికుల చావుకు సీఎం కేసీఆర్ యే కారణం అయ్యారని ఆరోపించారు. గ్రామ కార్యదర్శులను



తొలగించే అధికారం ముఖ్యమంత్రికి లేదన్నారు. బేషజాలకి పోకుండా పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని న్నారు. సీపీ టెంట్లు వేసుకోవడానికి అనుమతి ఇవ్వడం లేదని చెప్పుకొచ్చారు. అలాగే సీపీ, వీపీఓలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని మండిపడ్డారు. బీజేపీ మహిళలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఈటల అన్నారు. ఒకవేళ సాయంత్రం లోపు విధుల్లో చేరకపోతే.. విధుల్లో చేరని వాళ్లందరినీ ఉద్యోగాల నుంచి తొలగిస్తామంటూ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ నోటీసులను జారీ చేశారు. అంతేకాకుండా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం.. నిబంధనలను ఉల్లంఘించడ మేనని నోటీసుల్లో పేర్కొన్నారు. జేపీఎస్ యూనియన్ ఏర్పాటు చేయడం, సమ్మెకు దిగడం చట్ట విరుద్ధం అని తెలిపారు. ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి తమ సర్వీస్ డిమాండ్‌తో 2023 ఏప్రిల్ 28వ తేదీ నుంచి జేపీఎస్ యూనియన్‌గా ఏర్పడి సమ్మెకు దిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని నోటీసుల్లో సుల్తానియా పేర్కొన్నారు.

# ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా సోమేశ్ కుమార్

## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

## మూడేళ్ల పాటు అధికారంలో కొనసాగేలా ఆదేశాలు

**హైదరాబాద్,మే9,(ప్రజా మంటలు):** తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ తన



ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. మూడేళ్ల పాటు ఆయన పదవిలో ఉంటారు.

ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదవీ కాలం మూడేళ్ల పాటు అని ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ మరో ఆరు నెలల్లో తెలంగాణ ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత ఏర్పడే ప్రభుత్వం.. అప్పటి సీఎంను బట్టి కొనసాగించాలా వద్దా అనేదానిపై నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. అధికారిక ఉత్తర్వుల్లో మాత్రం మూడేళ్ల పదవి కాలం ఇచ్చారు. గతంలో సీఎస్‌గా పని చేసి రిటైరైన రాజీవ్ శర్మను కూడా కేసీఆర్ ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. సీఎం కేసీఆర్ ముఖ్య సలహాదారుకు కేబినెట్ హోదా ఉంటుంది. బిహార్‌కు చెందిన సోమేశ్ కుమార్ 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించినా సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ -క్యాట్ ఉత్తర్వులతో తెలంగాణలోనే ఆయన కొనసాగారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారు. క్యాట్ ఉత్తర్వులను తెలంగాణ హైకోర్టులో డీవోపీటీ సవాల్ చేసింది. ఈ వ్యవహారంపై విచారణ తర్వాత కొద్ది నెలల క్రితం తెలంగాణ హైకోర్టు ఆయన్ను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేసే అవకాశం కూడా లేక పోవడంతో సోమేష్ కుమార్ ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు. తెలంగాణ నుంచి రిలీవ్ అయిన సోమేష్‌కు ఏపీ ప్రభుత్వం ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. దీనికి ఏపీ ముఖ్యమంత్రి జగన్ కూడా ఆమోదముద్ర వేశారు. సోమేశ్ దరఖాస్తును డీవోపీటీ అంగీకరించింది. దీంతో ఆయనకు సలహాదారు పదవి ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. సోమేష్ కుమార్ తెలంగాణ సీఎం కేసీఆర్‌కు నమ్మకమైన అధికారి. సోమేష్ కుమార్ కి బిహార్ లోని రాజకీయలపై పట్టు ఉంది. ప్రశాంత్ కిషోర్ తో గంటల కొద్దీ మాట్లాడే చనువు ఉంది. దేశ రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన ఉంది. సర్వేల ఇన్ పుట్స్ ఎప్పటికప్పుడు కేసీఆర్ కి చేరవేస్తూంటారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతూంటాయి. పార్లమెంట్ ఎన్నికల వరకు బిహార్ లోని ఏదో ఓ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి దింపవచ్చని భావిస్తున్నారు. చాలా మంది సీనియర్లు ఉన్నప్పటికి వారిని కాదని కేసీఆర్ సోమేష్ కుమార్‌కు చీఫ్ సెక్రటరీ పదవి ఇవ్వడంపై నిరసలను వచ్చాయి. కేసీఆర్ సర్కార్ అక్రమాల్లో ఆయనకు వాటా ఉందని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపణలు చేసారు. ముఖ్యంగా ధరణి పోర్టల్ విషయంలో ఈ ఆరోపణలు ఎక్కువగా వచ్చాయి.

# జాతీయ బీసీ కమిషన్ చైర్మన్‌తో సీఎస్, డీజీపీ భేటీ

**హైదరాబాద్,మే9, (ప్రజా మంటలు):** జాతీయ వెనుక బడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహిర్‌ను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఒకరోజు పర్యటన సందర్భంగా హైదరాబాద్‌కు వచ్చిన చైర్మన్‌ను హరితా ప్లాజాలో కలసి తెలంగాణా రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు అమలవుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ఓబీసీలకు రిజర్వేషన్లు, రిజర్వేషన్ రోస్టర్ అమలును సీఎస్ శాంతి కుమారి వివరించారు.రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన ' షీ టీమ్స్' పోలీసు విభాగం చేపట్టిన వివిధ కార్యక్రమాలు డీజీపీ వివరించారు.

అదేవిధంగా పార్ల మెంట్ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మన్, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు టి. ఆచారి, సలహాదారు రాజేష్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా



వెంకటేశం, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అలోక్ కుమార్ ఇతర అధికారులు,బీసీ కమిషన్ చైర్మన్‌ను మద్యాద పూర్వకంగా కలిశారు.

# ఇంటర్ ఫలితాలలో పిఆర్‌బిఎం ప్రభంజనం

**కోరుట్ల టౌన్ మే 09 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం లోని పిఆర్‌బిఎం కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల కారస్పాండెంట్ పోతని ప్రవీణ్ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం మా కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారని ఈ



సంవత్సరము కూడా అదే స్ఫూర్తి కనబడిందని దీనికి మా యాజమాన్యానికి సహకరించిన అధ్యాపకులకు, తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎక్కల్ దేవి కీర్తన (985/1000), బైపీసీ గోనె శ్రీదేవి (980/1000), సిఇసి విభాగంలో తడుక రాహుల్ (953/1000), తోట లాస్య (953/1000) మార్కులు సాధించారని అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ లో గాజుల నిఖిత (462/470), సీఈసీ అలీన 485/500, బైపీసీ సాఫియానాజ్ (418/440) మార్కులు సాధించి కోరుట్ల పట్టణంలోనే ప్రథమ స్థానం సాధించారని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**జనగామ మే 09 (ప్రజామంటలు):** ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జనగామ బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత 9 రోజులుగా ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శిలను పర్మినెంట్ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శిలు చేస్తున్న చేస్తున్న నిరువదిక సమ్మెకు మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్ రామావత్, మిత్య నాయక్, నాయకులు పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, నాయకులు బొట్టు శివ, పుతుకునూరి కనుక చారి, మారేడు వినోద్ వల్లబోజు కళ్యాణ్, వలబోజు కళ్యాణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద లొకేషన్ జూనియర్ కళాశాల ఇంటర్‌లో జిల్లా స్థాయి ఉత్తమ ఫలితాలు

**జనగామ మే 09 (ప్రజామంటలు):** స్వామి వివేకానంద లొకేషన్ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారు. ఎంపిహెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరంలో గాదరి సౌమ్య 500 మార్కులకు గాను 470 మార్కులు, జె రవిత్రేయిని 464 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో గుర్రం ఆశ 1000 మార్కులకు గాను 975 మార్కులు, నాగరాణి 966 మార్కులు సాధించారు. ఎం.ఎల్.టి మొదటి సంవత్సరంలో





500 మార్కులకు గాను 412 మార్కులు సాధించారు. ఎం.ఎల్.టి. రెండవ సంవత్సరంలో పిట్టల ప్రశాంత్ 1000 మార్కులకు గాను 937 మార్కులు, బానోతు సుమతి 923 మార్కులు సాధించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ ఉడుగుల రమేష్ అభినందిస్తూ మాట్లాడారు. రాబోయే కాలంలో మంచి ఫలితాలు సాధించి నర్సింగ్ విభాగంలో విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీశైలం, యాదగిరి, శ్రావణి, శ్రీలత, స్వాతి పాల్గొన్నారు.

# పోతారం(జె) గ్రామంలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల బొడ్రాయి

## పాల్గొన్న ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్

**అక్కన్నపేట్ మే 09 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం పోతారం (జె) గ్రామంలో భూలక్ష్మి, శ్రీ లక్ష్మి నాభిశిల (బొడ్రాయి) మరియు దుర్గమ్మ తల్లి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్



కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని దుర్గమ్మ దీవెనలు ప్రజలపైన ఉండాలని కోరుకుంటునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట్ జెడ్పిటిసి భూక్యా మంగ, అక్కన్నపేట్ ఎంపిపి భీలు నాయక్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవల్లి సరోజన తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లల పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం

**సైదాపూర్ మే 09 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి, గోదావరి జలాలు సైదాపూర్ మండలానికి తెచ్చిన ఘనత సీఎం కెసిఆర్ దే అన్నా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. సైదాపూర్ మండల పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్ర






కళ్యాణ లక్ష్మి పథకం కింద 16 లక్షల 1856 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఇప్పటివరకు ఈ సైదాపూర్ మండలంలో 1268 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 11 కోట్ల 98 లక్షల 20 వేల708 రూపాయలను ఆడబిడ్డలకు అందజేయడం జరిగింది. అనంతరం 9 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా 1లక్ష 67 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వెన్కేపల్లి గ్రామంలో తుమ్మల చెరువు నుండి పోలుకమ్మ చెరువు వరకు 19 లక్షల 80 వేల రూపాయలతో చేపడుతున్న కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి.... అనంతరం.. మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం అధ్వర్యంలో వీర్లబండ వద్ద మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. ప్రజలకు కావాలసిన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోంది పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా. కార్యక్రమంలో ఎంపీపీ రాష్ట్ర ఎంపీపీల ఫోరమ్ అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి సింగల్ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, బిల్లా వెంక రెడ్డి, స్థానిక సర్పంచ్ కొండ గణేష్, ఎంపీటీసీలు జంపాల సంతోష్ ఓదేలు సర్పంచులు రాజిరెడ్డి, బత్తుల కొమురయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజయ్య, రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి బెదరకోట రవీందర్, ప్రవీణ్, ముత్యాల వీరారెడ్డి, కూతురు విద్యాన్ రెడ్డి, ఎల్కేపల్లి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు పూసల ఆంజనేయులు, స్వామి, సురేష్, టిఆర్ఎస్ కార్యకర్తలు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

- రాష్ట్ర స్థాయి రెండో ర్యాంక్ సాధించిన శరణ్య
- విజయ సంకేతం చూపుతున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు
- మార్కుల జాబితాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**గొల్లపల్లి మే 09 (ప్రజామంటలు):** గొల్లపల్లి ఆదర్శ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మండలంలోని కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అలాగే ఎంపీసీ విభాగంలో స్థానిక ప్రభుత్వాలు జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు కోడిపెల్లి సోని అనే విద్యార్థిని 933 మార్కులతో కేతనం ఎగరవేయగా, బైపిసి విభాగంలో గడుగు అమూల్య 932 సాధించి ప్రతిభను చాటుకుంది సిఈసీ విభాగంలో గణేష్ 857 మార్కులు సాధించి సత్తా చాటగా బరిబద్దల గణేష్ 931, గాజంగి వర్షిత 926, శృతి లయ 920, అక్షయ 904, త్రిష 903 మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు. ద్వితీయ సంవత్సరం సైన్స్ విభాగంలో 65





బొంకూర్ గ్రామానికి చెందిన ధ్యావనంది శరణ్య అనే విద్యార్థిని ఆదర్శ కళాశాల విభాగంలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 985 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచింది. గుర్రం పూజిత ఎంపీసీ విభాగంలో 977 మార్కులు, ఎ. కళ్యాణి 970 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. బైపిసి ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఆడెపు ప్రణయ 975 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటింది. 90 నుంచి 47% ఉత్తీర్ణతతో ఆదర్శ మంది పరీక్ష రాయంగా 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 97 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విభాగంలో 86 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 42 మంది విద్యార్థులు ఉన్నతశ్రేణి ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఏనుగు మల్లయ్య తెలిపారు. ఉన్నతశ్రేణి ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర జిల్లాస్థాయిలో మెరిసిన విద్యార్థులను కళాశాలల ప్రిన్సిపాల్ లు ఈరవేని రాజ్ కుమార్, ఏనుగు మల్లయ్య శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేకంగా అభినందించారు.

# దేశంలోనే 'సేఫేస్ట్ సిటీగా హైదరాబాద్'

- శాంతి భద్రతల మరింత పటిష్టత కోసం కొత్త ఠాణాలు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

**సికింద్రాబాద్ మే 09 (ప్రజామంటలు):** దేశం లోనే సేఫేస్ట్ సిటీగా హైదరాబాద్ కు గుర్తింపు ఉందని, దీన్ని కొనసాగించేదుకు ప్రభుత్వం జీవో నెంబర్ 32 ప్రకారం సిటీలో కొత్త లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను మంజూరు చేసిందని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. మంగళవారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ ను ఆయన పోలీస్ అధికారులతో కలసి సందర్శించారు. త్వరలోనే కమ్యూనిటీ హాల్ లో వారాసిగూడ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 35 ఏండ్ల తర్వాత హైదరాబాద్ లో పోలీస్ స్టేషన్ల రీ ఆర్గనైజేషన్ కింద సౌత్ ఈస్ట్, సౌత్ వేస్ట్ రెండు కొత్త జోన్ల తో పాటు 11 ఏసీపీ డివిజన్లు, 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సిటీలో రోజు, రోజుకి వాహనాల సంఖ్య విపరీతంగా పెరుగు తుందని, ప్రస్తుతం నగరంలో 80 లక్షల వాహనాలు తిరుగుతున్నా యన్నారు. ట్రాఫిక్ సమస్యలను కంట్రోల్ చేసేం దుకు గాను కొత్తగా 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, ఒక ఏసీపీ, ఒక జోన్ ట్రాఫిక్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు సైబర్ క్రైమ్, ఐటీ సెల్, సోషల్ మీడియా సెల్ లను కూడ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత నాలుగు రోజులుగా సిటీలో పర్యటిస్తూ కొత్తగా ఏర్పాటు చేయనున్న పోలీస్ స్టేషన్ లకు సంబందించిన భవనాలను, అందులో ఉన్న సౌకర్యాలు, సమస్యలను పరిశీలిస్తున్నామని తెలిపారు. బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ భవనాన్ని కొత్త పోలీస్ స్టేషన్ కోసం ఇచ్చిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, కార్పొరేటర్ కంది



శైలజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్, అడిషనల్ డీసీపీ శ్రీనివాసరెడ్డి, వారాసిగూడ ఏసీపీ శ్రీనివాస్, కాచిగూడ ఏసీపీ ఆకుల శ్రీనివాస్, సుల్తాన్ బజార్ ఏసీపీ దేవేందర్, చిలకలగూడ సీఐ నరేశ్, డీఐ నాగేశ్వర్ రావు , కార్పొరేటర్ కంది శైలజ, నాయకులు కంది నారాయణ, శ్రీకాంత్, సాయి, పాల్గొన్నారు.

# కోరుట్లలో రెండు రోజులు మంచినీటి సరఫరా నిలిపివేత

**కోరుట్ల మే 09 (ప్రజామంటలు):** పట్టణానికి త్రాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పంప్ హౌజ్ వద్ద గల వాల్వ్ లీకేజీ మరియు ఇంటర్ కనెక్షన్స్ మరమ్మత్తులు ఉన్నందున తేదీ: 11-05-2023 నుండి 12-05-2023 వరకు పట్టణంలో మంచినీటి సరఫరా నిలిపివేయబడును. కావున పట్టణ ప్రజలు గమనించగలరు.

# 'సీఎం కప్' క్రీడలను విజయవంతం చేయండి

**కోరుట్ల టౌన్/ కథలాపూర్ మే 09 (ప్రజామంటలు):** కథలాపూర్ లో ఈ నెల 15వ తేదీ నుండి నిర్వహించబోయే సీఎం కప్ క్రీడాలను విజయవంతం



చేయాలని కథలాపూర్ ఎంపీపీ జవాజీ రేవతి గణేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో సీఎం కప్ ను ఈ నెల 15వ తారీఖు నుండి 18వ తారీఖు వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 13వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు మండల పరిషత్ కార్యాలయంలో తమ జట్ల మరియు వ్యక్తి గత వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్ధన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఏంఈఓ ఆనంద రావు ఎంపీఓ గంగాధర్, ఏఎస్ఐ అలీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

**జగిత్యాల మే 09 (ప్రజామంటలు):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో అన్ని విభాగాల్లో ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధనలో ముందున్నారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో యస్.రవి





466/470, కదారి రమ్య 466/470, సంగ రక్షణ 466/470, బైపీసీ విభాగంలో సబూరా నసీం 433/440, సీఈసి విభాగంలో మదినా నసీర్, ఎంఈసి విభాగంలో సిగిరి ప్రగతి 482/500 మార్కులు సాధించారు. అలాగే సెకండ్ ఇయర్ ఫలితాల్లో ఎంపిసి విభాగంలో జి. వినిత 992/1000, టి. స్ఫూర్తి 990/1000, బైపీసీ విభాగంలో ఆర్. వైష్ణవి 978/1000, సీఈ సి విభాగంలో డి. మని వివేక్ 955/1000 సాధించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కుల సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను, తల్లిదండ్రులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో కోరుట్ల శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కోరుట్ల మే 09 (ప్రజామంటలు):** మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఘనవిజయం సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపిసి విభాగంలో దేవాసి సంజీవ్ 463/470, అల్లెపు పవిత్ర 462 /470, చాడ అక్షయ 461/470, శివరాత్రి సంధ్య461/470, చాడ సాత్విక 460/470, సెకండ్ ఇయర్ ఎంపిసి విభాగంలో రౌతు శ్రీజ 990 /1000 మార్కులు, సెకండ్ ఇయర్ బైపిసి విభాగంలో రాచర్ల వైష్ణవి 988/1000 మార్కులు, సెకండ్ ఇయర్ సిఈసి విభాగములో అల్లకొండ సుకన్య 977/1000 , జంగిలి శ్రీ సాయి ప్రియ 977/1000 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంఈసిన విభాగములో చంద్రపాల్క కారుణ్య కెలియా 970/1000 మార్కులు సాధించారు. కోరుట్ల పట్టణం నుండి రాష్ట్ర






స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుందరికీ మరియు వారి తల్లిదండ్రులకు మరియు ఇట్టి విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ నలువాల శేఖర్ రెడ్డి, ముసిపట్ల రాజేందర్, ప్రిన్సిపల్ కొప్పుల శ్వేత శుభాకాంక్షలు తెలియజేసారు.

## గోధూర్‌లో శ్మశాన, ప్రభుత్వ భూముల సర్వే

**ఇబ్రహీంపట్నం మే 09 (ప్రజామంటలు):** మండలంలోని గోధూర్ గ్రామంలో స్మశానాలు ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వేనెంబర్ 71, 202, 286 లను సర్వే చేసి హద్దులు తెలపాలని ప్రజావాణిలో తాహసిల్దార్ కు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విన్నవించుకోగా మంగళవారం సర్వేయర్లు




హద్దులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు సంగ శ్రీనివాస్ సభ్యులు బండి ఆనంద్, అల్లెపు నవీన్, నల్ల రాజశేఖర్, మ్యాన సత్యం, జేల్ల లసమయ్య, వంగ మహేష్, ఆర్మూర్ నరసయ్య,చెట్ల శ్రీనివాస్, వల్లకొండ నర్సయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఉద్యోగాలు మనకు వద్దంటూ....

### సీఎం కు తెలంగాణ జన సమితి నాయకుడి లేఖ

**మెట్ పల్లి మే 09 (ప్రజామంటలు):** మన తెలంగాణ ఉద్యోగాలు మనకు వద్దంటూ సీఎంకు తెలంగాణ జన సమితి మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పసునూరి శ్రీనివాస్ ఒక లేఖ వ్రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నియమాకాలు మనకే అంటూ ఆశపడిన నిరుద్యోగులందరూ తెలంగాణ ఉద్యమం చేసి చివరకు ఎలాంటి నియామకాలు లేక నిరుత్సాహానికి గురవుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి కి కనువిప్పు కోసమే ఈ లేఖ వ్రాసినట్టు చెప్పారు. తాజాగా మహారాష్ట్ర కి చెందిన శరద్ అనే వ్యక్తి ని తన వ్యక్తిగత సహాయకునిగా నియమించుకోవడం తెలంగాణ ప్రజల్ని అవమానిం చినట్టేన న్నారు. ఇప్పటి వరకు తెలంగాణ పై ప్రేమ చూపిన కేసీఆర్ కేంద్రంలో అధికా రం కోసం ఇతర రాష్ట్రాల పై ప్రేమ చూపడం, వారికి ఉద్యోగాలతో పాటు కాం ట్రాక్టులు కూడా అప్పజెప్పడం సరికాదాన్నారు. తాజాగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల్ని తీసివేస్తానని బెదిరించడం కూడా మహా రాష్ట్ర నిరుద్యోగుల కోసం కావచ్చేమోనని వెటకారంగా అన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన మాటకి కట్టుబడి తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియామకాలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



### ఇంటర్మీడియట్ ఫలితాలలో
### కోరుట్ల మాస్ట్రో జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కోరుట్ల మే 09 (ప్రజామంటలు):** మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల లోని మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఘనవిజయం సాధించారు. రెండవ సంవత్సరము ఎంపీసీ లో



మార్కులు, సిహెచ్. రష్మిత 992, ఎస్. వైష్ణవి 986/1000, బైపీసీ బి. ప్రతిభ 980/1000, సీఈసీ ఏ. దీప్తి 983/1000 సాధించారు. అలాగే మొదటి సంవత్సర విభాగం లో ఎంపీసీలో శ్రీనిధి 464/470, బైపీసీ లో తస్లీమ్ 425/440 సీఈసీ లో స్నేహ, ఇందు 481/500 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థుల ను మరియు అధ్యాపక బృందానికి, తల్లి దండ్రులకు మాస్ట్రో కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ను అభినందించారు.

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

### రోడ్డుకు అడ్డంగా కట్టిన నెట్ వైర్లను తగిలిన ట్రాన్స్ ఫోర్టు వెహికల్

### అడ్డంగా పడిపోయిన కరెంట్ పోల్, కరెంట్ వైర్లు..

**సికింద్రాబాద్ మే 09 (ప్రజామంటలు):** బౌద్ధనగర్ వారాసిగూడ మెయిన్రోడ్డు పై మంగళవారం సాయంత్రం ఓ ట్రాన్స్ ఫోర్టు వెహికల్ కు ఫైబర్ నెట్ కేబుల్ తగిలి, కరెంట్ పోల్ కింద పడిన ఘటన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం....అటుగా వచ్చిన వెహికల్ కు రోడ్డు అడ్డంగా తక్కువ ఎత్తులో ఉన్న ఫైబర్ నెట్ కేబుల్ వైర్ తగిలింది. దాంతో వైర్ కరెంట్ పోల్ కు కట్టి ఉండటంతో , వెహికల్ వేగానికి కరెంట్ పోల్, తీగలతో పాటు రోడ్డు కు అడ్డంగా పడిపోయింది. ఆ సమయానికి కరెంట్ సరఫరా కూడ ఉండటంతో ఒకే



సారి ట్రిప్పు అయి, కరెంట్ సరఫరా నిలిచిపోయింది. సమయానికి రోడ్డుపై జనసంచారం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సంబందిత ట్రాన్స్కో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతు చర్యలు చేపట్టారు. కరెంట్ స్తంబాలకు రోడ్లకు అడ్డంగా, తక్కువ ఎత్తులో ఇష్టారాజ్యంగా డిష్, నెట్ కేబుళ్ళు, ఫ్లెక్సీలు కడుతుండటంతో ఇలాంటి ప్రమాదాలు సాదారణంగా మారాయని, అధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# వివోఏల ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

- వి.ఓ.ఏ. లతో వెట్టి చాకిరి చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి
- ఫోన్ ద్వారా వి.ఓ.ఏ. లకు మద్దతు ప్రకటించిన పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ మే 09 (ప్రజామంటలు):** కరీంనగర్ కలెక్టరేట్ ముందు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ ఐకెపి వివోఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు చేపడుతున్న ఒకరోజు ధర్నా కార్యక్రమానికి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, లింగమూర్తి హాజరై కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ.... విఓఏ ల న్యాయమైన డిమాండ్లు అయినటువంటి ఉద్యోగ భద్రత కల్పించడం, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయడం, ఆరోగ్య భీమా మరియు ఇన్సూరెన్స్ కల్పించడం, అర్హులైన విఓఏ లకు సీ.సీ.లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ బ్యాంకు రుణాలను సకాలంలో సక్రమంగా తిరిగి చెల్లించే విధంగా బాధ్యత వహిస్తూ ప్రభుత్వ పథకాలను మహిళలు పొందే విధంగా వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాల పైన సర్వేలు చేసి ప్రభుత్వానికి అందిస్తూ ప్రభుత్వానికి మరియు టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యక్రమాలకు మహిళలను సమీకరణ చేయడంలో కీలకంగా పనిచేస్తున్న ఈ ఐకెపి విఓఏ లకు ప్రభుత్వం కేవలం 3900 రూపాయల గౌరవ వేతనం మాత్రమే ఇవ్వడం వీరిని అవమానించినట్లు అవుతుంది. కేంద్ర ప్రభుత్వ కనీస వేతన చట్టం ప్రకారం ఎనిమిది గంటలు పని చేసే ప్రతి ఒక్కరికి కనీసం 20,000 రూపాయల కనీస వేతనం ఉండాలని పెరిగిన నిత్యవసరాల ధరల వలన కుటుంబ పోషణ భారంగా మారిన ఈ రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18900 మంది ఉన్నటువంటి విఓఏ సమస్యలను వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే



పరిష్కరించాలని అప్పటివరకు కాంగ్రెస్ పార్టీ వీరికి అండగా ఉంటుందని, అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీరందరితో కలిసి సెక్రటరీయట్ ను ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఫోన్ ద్వారా విఓఏ సంఘం జిల్లా అధ్యక్షురాలితో మాట్లాడుతూ.... వారికి తమ సమస్యలను పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది. ధర్నాకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు విఓఏ ల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ధర్మసాగర్ మే 09 (ప్రజామంటలు):** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ధర్మ సాగర్ మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇప్పటికే రైతులు అకాల వర్షాలతో తల్లడిల్లుతున్నారని, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి



ఇబ్బందులు కలిగించవద్దని, తేమ శాతం కాస్త అటు ఇటు ఉన్న తూకం వేయాలని అధికారులను ఆదేశించారు.రైతులు కూడా ప్యాడి క్లినర్ ల ద్వారా ధాన్యం తూర్పారబట్టి తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటవెంటనే తరలిస్తూ మిల్లర్లు కూడా 24 గంటలలోగా ధాన్యం దించుకునేలా పర్యవేక్షించాలని, ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన చేయాలని అధికారులకు సూచించారు.

**వేలేరు మండలంలో కంటి వెలుగు శిబిరం తనిఖీ....**

వేలేరు మండలం లోని మల్లికుదుర్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం తనిఖీ



చేశారు. ఈసందర్భంగా ఆమె కంటి పరీక్షలు జరుగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగుకు వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కంటి వెలుగు శిబిరంలో వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, కో ఆపరేటివ్ జిల్లా అధికారి నాగేశ్వర్, తహశీల్దార్ రజనీ, ఎంపీడీఓ జవహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**హుజురాబాద్ మే 09 (ప్రజామంటలు):** రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో హుజురాబాద్ విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో....**

ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో 56% ప్రథమ సంవత్సరంలో 49% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ నిర్మల తెలిపారు. ఒకేషనల్ ఎలక్ట్రికల్ గ్రూపు నుండి సిద్దార్థ్ 958 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాడని, ఫిషరీస్ లో ప్రనిత 932 మార్కులు, ఎంపీసీ లొ శబనం 852 మార్కులు, బైపీసీ మంద ప్రవంతి 858, సిఈసిధ లో తూర్పాటి రజిత 716 మార్కులు, హెచ్ఈసి లో అంబాల రమ్య 863 మార్కులు సాధించారని ఆమె తెలిపారు. ప్రథమ సంవత్సరం సిఈసిప లో భవాని 368 మార్కులు ఎలక్ట్రికల్ , కమ్యూనికేషన్ గ్రూపు నుండి శశి ప్రీతం కు 425 మార్కులు సాధించారని తెలిపారు.

**కాకతీయ జూనియర్ కళాశాలలో.....**

ఇంటర్ ఫలితాలలో హుజురాబాద్ కాకతీయ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి డివిజన్లోనే ప్రథమ స్థానం పొందాలని ప్రిన్సిపల్ వేణుమాధవ్ తెలిపారు ఎంపీసీ లో వై సాత్విక 989 మార్కులు నందిత 988 మార్కులు బైపిసి విభాగంలో పి. అక్షయ్ 984 బి. సుహాసిని 981 మార్కులు సీఈసీలో జి. సాయి మనీ 977 సరోజ్ వర్ధన్ 957 మార్కులు మొదటి సంవత్సరం ఎంపీసీలో జి. మన్మద్ 464 మార్కులు, ఎస్ఎస్ శ్రావణి 463 మార్కులు బైపిసి లో



సోఫియా 430, పద్మప్రియ 424 మార్కులు సీఈసీలో డి. కావ్య శ్రీ 481 మార్కులు, సబిహ 480 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్ డైరెక్టర్లు సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, తిరుపతిరెడ్డి లు అభినందించారు.

# గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ

**ఇబ్రహీంపట్నం మే 09 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ లో గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో స్వచ్ఛ సర్వేక్షన్ కి సంబంధించిన ప్రతి ఇంటికి సొక్ పిట్స్ నిర్మించుకోవాలని, ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను కలిసి సొక్ పిట్స్ నిర్మాణాన్ని గురించి తగు సూచనలు చేయడం జరిగింది. వారు మీరు ఇచ్చిన సూచనలతో సూపర్ నిర్మించుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, తాహసిల్దార్ మహేశ్వర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభు, మండల పంచాయతీ అధికారి దొండ కృపాకర్, ఏటీఎం శంకర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షానికి జాతీయ రహదారిపై నేలకొరిగిన వృక్షాలు..

### రక్షణ చర్యలు చేపట్టిన పట్టణ సి.ఐ. రమేశ్

**హుజురాబాద్ మే 09 (ప్రజామంటలు):** మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి వద్ద కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారి పక్కన గల వృక్షాలు నేలకొరిగి





ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిందన్న సమాచారం అందుకున్న హుజురాబాద్ పోలీసులు పట్టణ సిఐ బొల్లం రమేశ్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. రాజన్న, సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకొని సర్పంచ్ ప్రతాపరెడ్డి సహకారంతో జెసిబిని తెప్పించి జాతీయ రహదారిపై పడిపోయిన చెట్లను పక్కకు తొలగించడం జరిగినది. వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా రక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజన్న, బ్లూ కోల్ట్ సిబ్బంది షౌకత్ హుస్సేన్, సంపత్ హెడ్ కానిస్టేబుల్, అవినాష్ కానిస్టేబుల్, హోంగార్డులు శ్రీనివాస్, సదానందం, వేణు డ్రైవర్, జేసీబీ డ్రైవర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంక్,

### స్టేట్ 8వ ర్యాంక్ సాధించిన విద్యార్థి అశ్విత

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తన్నీరు హరీష్ రావు

### ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ 9 మే (ప్రజామంటలు):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో హుస్నాబాద్ గర్ల్స్ జూనియర్ కాలేజీ లో ఇంటర్మీడియట్ ఎంపిసి ఇంగ్లీష్ మీడియం రెండవ సంవత్సరం చదువుతున్న గుంటిపల్లి అశ్విత 986/1000



జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ స్టేట్ లో 8వ ర్యాంక్ సాధించిన సందర్భంగా శాలువతో సన్మానించి భావి భారత నిర్మాణానికి నేటి విద్యార్థులే పునాదులని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో మనస్ఫూర్తిగా కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలతో విజయం సాధిస్తారని అన్నారు. మెరుగైన ఫలితాలు సాధించినందుకు అధ్యాపకులను, అభినందించారు.

### గణేశ్ దేవాలయ చైర్మన్ 'సత్యనారాయణ' కు సన్మానం

**సికింద్రాబాద్ మే 09 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ శ్రీ గణేశ్ దేవాలయ ధర్మకర్తల పాలకమండలి ఛైర్మన్ గా నియమితులైన ఓదేల సత్యనారాయణ ను మంగళవారం బోయిగూడ లోని సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షుడు




మంచాల గోపి సన్మానించారు. బోయిగూడ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో సత్యనారాయణకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. సత్యనారాయణ దేవుడు, భక్తుల సేవలో తరించాలని, భవిష్యత్ లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సత్యనారాయణ మాట్లాడుతూ....గణేశ్ ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగేశ్ రెడ్డి, ఒరుగంటి రాజు, ప్రసాద్ చారి, మణి, రాజు యాదవ్ లు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం

### పాల్గొన్న సామాజిక సేవకరాలు మంజుల రెడ్డి

**చిగురుమామిడి మే 09 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సేవకురాలు కర్ర కంటి మంజుల రెడ్డి కి యువసేన సభ్యులు డప్పు




వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం రథయాత్రలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. మంజులరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని కోరుకున్నాను అన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ఘన స్వాగతం పలికిన యువసేన సభ్యులకి, గ్రామస్తులకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మంజులక్క యువసేన అధ్యక్షులు మంద శ్రీనివాస్, కక్కెర్ల అవినాష్ గౌడ్, ముకేశ్, కృష్ణ, సాయినాథ్, సాయిగౌడ్, మహేష్, సాగర్, రమేష్, ముకుంద్, రాజు, లడ్డు, అనిల్ తదితరులున్నారు.

# బీసీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

## బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల నాగరాజు

**జగిత్యాల మే 09 (ప్రజామంటలు):** బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల నాగరాజు మాట్లాడుతూ.... బీసీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు బీసీలకు చట్టసభల్లో 50 శాతం



రిజర్వేషన్లు కల్పించాలని, పెండింగులో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు రెఅంబేర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, అలాగే 2018లో దరఖాస్తు చేసుకున్న బీసీ రుణాలు వెంటనే మంజూరు చేయాలని, రాష్ట్రంలో, కేంద్రంలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జగిత్యాల పట్టణంలో 60 శాతం ఉన్న బీసీలకొరకు బీసీ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టళ్ల స్వంత భవనాలు నిర్మించాలని, పెరుగుతున్న ధరల కనుగుణంగా బీసీ విద్యార్థుల స్కూల్ స్థాయి మరియు కళాశాల స్థాయి మెస్ చార్జీలు పెంచాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓరుగంటి భార్గవరామ్ ,పోతంశెట్టి సతీష్ట రాజ్, బాలెవరుణ్, పెండెం చిన్నగంగాధర్, వంశి, గాలిపెల్లి గంగప్రసాద్, పెండెం చిన్నగంగాధర్, ముత్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం ప్రాజెక్టు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ మే 09 (ప్రజామంటలు):** జనగామలో కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు సమావేశంలో పాలకుర్తి, బమ్మెర, వాల్మిడి, అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలక్టర్



సి.హెచ్. శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టూరిజం అభివృద్ధి పనులు బమ్మెర, పాలకుర్తి, వల్మిడి గ్రామాలలో దేవాలయ అభివృద్ధి పనులు, కళ్యాణ మండపం, అంతర్గత రోడ్లు, గెస్ట్ హౌస్, హోటల్ ఆలయ పరిసరాల్లో ప్రజల సౌకర్యార్థం ప్రతిపాదించిన పనులను వెంటనే పూర్తి చేయాలని టూరిజం, రోడ్ల భవనాల, దేవాదాయ శాఖ సంబంధిత కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు పనులు పూర్తి అయిన వెంటనే ఆలయ ప్రాంగణంలో ప్లాంటేషన్ పనులు నిర్వహించాలని అన్నారు. త్వరలో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించను నేపథ్యంలో పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్రరావు, ప్రొఫెసర్ పాండురంగారావు, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్ గోపాలరావు, నరసింహారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య, ఉప కేంద్రాల తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్. లలిత దేవి

**చిగురుమామిడి మే 09 (ప్రజామంటలు):** జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలిత దేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మరియు ఆరోగ్య ఉపకేంద్రం రేకొండ ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీల నమోదు, ప్రతి గర్భిణీ స్త్రీలు గవర్నమెంట్ హాస్పటల్ లోనే కాన్పు అయ్యే విధముగా ఆశ కార్యకర్తలు,



ఏఎన్ఎమ్ లు మరియు అంగన్వాడి టీచర్లు పని చేయాలని, పిల్లలకు టీకాలు, టిబి పేసంట్లను గుర్తించడంలో వైద్య సిబ్బంది బాగా పని చేయాలని సూచించారు. కెసిఆర్ కిట్ మరియు న్యుట్రిషన్ కిట్ ల ప్రాముఖ్యత గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 18 సం.ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేయాలన్నారు. అనంతరం పోషణ అభియాన్ ప్రోగ్రామ్ కు హాజరు అయి ప్రసంగించారు. గర్భం దాల్చిన రోజు నుంచి సరైన పోషకాహారం తీసుకున్నట్లయితే రక్త హీనత నుంచి తనను తాను ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పండంటి బిడ్డలకు జన్మనివచ్చని అందుకోసం పిహెచ్ సి మరియు అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ధర్మా నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్లాపులు వెక్కిరిస్తున్నా..తరముకొస్తున్న ఆఫర్లు

## లక్కీగాళ్..పూజా హెగ్డే

రెండేళ్లుగా పూజా హెగ్డే సినీ కెరీర్ చూసుకుంటే ఒక్క హిట్ కూడా లేదు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' తర్వాత పూజా నటించిన 6 సినిమాలు పెవీలియన్ బాట పట్టాయి. సౌత్‌లో ఫ్లాపులు పలకరిస్తున్నాయని నార్త్‌కు వెళ్తే.. నార్త్‌లో కూడా ఇదే పరిస్థితి. గంపెడంతో ఆశలు పెట్టుకున్న 'సర్కస్' తొలిరోజే డిజాస్టర్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ ఘోరంగా ఫ్లాప్ అయింది.ఇక ఎంతో ఇష్టపడి కష్టపడి చేసిన 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సైతం డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. అయితే వరుస డిజాస్టర్‌లు పలకరిస్తున్నా పూజాకు మాత్రం అవకాశాలు కూడా బానే వస్తున్నాయి. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలుండగా.. లేటెస్ట్‌గా బాలీవుడ్‌లో మరో ఆఫర్ పట్టేసింది ఈ బ్యూటీ. షాహిద్ కపూర్ హీరోగా చేయబోయే 'కోయి షక్'లో పూజానే హీరోయిన్‌గా ఎంపికయ్యిందని టాక్. ఈ సినిమాను మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్నాయి. మలయాళంలో ఆయన సినిమాలకు తిరుగులేదు. మోహన్‌లాల్, దుల్కర్, పృథ్వీరాజ్ వంటి హీరోలకు బ్లాక్ బస్టర్ సినిమాలిచ్చాడు. ప్రస్తుతం పూజా తెలుగులో మహేష్‌బాబు హీరోగా నటిస్తున్న ఈ సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూడు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నాలుగో షెడ్యూల్ కోసం ముస్తాబవుతుంది.

# ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఇబ్రహీంపట్నం కళాశాల మార్కుల ప్రభంజనం

**ఇబ్రహీంపట్నం మే 09 (ప్రజామంటలు):** మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇబ్రహీంపట్నం కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు. ఎంపిసి సెకండ్ ఇయర్ లో ఫస్ట్ ఎన్. ప్రీతి 987/1000, సెకండ్ గా ఎం. సంధ్య 973/1009 సాధించారు. బైపిసి ఎంపిసి సెకండ్ ఇయర్ లో ఫస్ట్ ఎం. జ్యోతిర్మయి 970/1000 సెకండ్ స్థానం లో ఎన్. రవీనా 960/100 మార్కులు సాధించారు. సిఈసి0 సెకండ్ ఇయర్ లో ఫస్ట్ బి. రమ్య 944/1000, సెకండ్ ర్యాంక్ ఆర్. మానస 900/1000 నిలిచారు. హెచ్ఈసిఎ సెకండ్ ఇయర్ లో ఫస్ట్ ర్యాంక్ కె. నవనీత 808/1000 సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపిసి ఫస్ట్ ఇయర్ లో ఫస్ట్ పి. అనన్య 464/470, ఎంపిసి ఫస్ట్ ఇయర్ లో సెకండ్ ఏ. రుషిక 455/470, బైపిసి ఫస్ట్ ఇయర్ లో ఫస్ట్ డి. చందన 410/440, బైపిసి ఫస్ట్ ఇయర్ లో సెకండ్ వి. రష్మిత 389/440, సిఈసి ఫస్ట్ ఇయర్ లో ఫస్ట్ టి. శ్రీయా 438/500, సిఈసి ఫస్ట్ ఇయర్ లో సెకండ్ బి. నికిత 415/500, ఫస్ట్ ఇయర్ లో ఎండి ఇర్ఫాన్ 397/500 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మన కళాశాల యొక్క పేరును



నిలబెట్టారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఏ. సంజీవ్ అభినందనలు తెలిపారు. వాళ్ళ విజయానికి ఎల్లవేళలా తోడ్పాటు అందించిన అధ్యాపకులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు కూడా బాగా విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించి కళాశాలకు మరియు అధ్యాపకులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ప్రిన్సిపాల్ ఏ. సంజీవ్ తెలిపారు.

# ప్రతి నాయకుడు అంబేద్కర్ స్ఫూర్తి అంటాడు

- కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఎందుకు మాట్లాడరు
- డాక్టర్ జేరిపోతుల పరుశురామ్

**జనగామ మే 09 (ప్రజామంటలు):** భారత దేశంలోని ప్రతి నాయకుడు, రాజకీయ పార్టీలు వేదికలెక్కి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి తో ఆయన రాసిన రాజ్యాంగం బద్ధంగానే నడుస్తున్నామని మాట్లాడుతున్నారు, కానీ ఆర్బిఐ ని ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని ఎందుకు మాట్లాడరని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ ప్రశ్నించారు. మంగళవారం జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని 140వ వారం జ్ఞానమాల అంబేద్కర్ విగ్రహానికి వేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు, పాలకులు, రాజకీయ పార్టీలు, పౌర సమాజం ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఆకాశమంత ఎత్తుకుంటున్నారు. వారి అవకాశం కోసం కానీ చరిత్రత్మకంగా నిర్ణయం తీసుకునే కాడ మాట్లాడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి పల్లె నుండి ఢిల్లీ వరకు పాదయాత్ర, ప్రజా చైతన్య రథయాత్ర, జ్ఞాన యుద్ధాయాత్ర ఢిల్లీలో 11 సార్లు మహాధర్నా నిర్వహించి కేంద్ర మంత్రులను, పార్లమెంటు, రాజ్యసభ సభ్యులను జాతీయ ప్రాంతీయ పార్టీల అధ్యక్షులను కలసి వినతి పత్రం ఇవ్వగా ఇది సరైన డిమాండ్ దీని కట్టుబడి ఉన్నామని చెప్పి పార్లమెంట్లో మాట్లాడకపోవడం చాలా బాధాకరం అందుకే మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా నాయకులు జేరిపోతుల రఘు, తిప్పారపు ప్రసాద్, చింతల కనకరాజు, తాళ్లపెల్లి ఎల్లేష్ పల్లపు ఎల్లేష్, గొల్లూరి ప్రవీణ్, గడ్డం అఖిల్, జేరిపోతుల నర్సయ్య, కన్నారపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ హన్మండ్లు

**గొల్లపల్లి మే 09 (ప్రజామంటలు):** యాసంగి మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను మొక్కజొన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు రైతులకు సూచించారు మంగళవారం గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను గొల్లపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... రైతుల సంక్షేమం వారి అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అందులో భాగంగా యాసంగి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వరంగ సంస్థలకు విక్రయించి కనీస మద్దతు ధరను పొందాలని సూచించారు. విక్రయాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస వసతులు కల్పించాలని ఈ సందర్భంగా మార్కెట్ అధికారులను చైర్మన్ ఆదేశించారు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను మంజూరు చేయించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా రైతుల పక్షాన ఏఎంసి చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొస్కుల జలంధర్, వైస్ చైర్మన్ ఆవుల సత్తయ్య, సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, చెందోలి సింగిల్ విండో చైర్మన్ వెంకట మాధవరావు, ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, ఇస్రాజ్



పల్లె సర్పంచ్ గంగాధర్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు బొల్లం రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు చాడ వెంకటరమణ, సతీష్ గౌడ్, పోచయ్య, ఎంసీ మాజీ చైర్మన్ ముస్కు నారాయణరెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఫిజొద్దిన్, సూపర్ వైజర్ గుర్రాల వెంకట నర్సయ్య, డిఈఓ చెవులమద్ది సురేందర్, ప్యాక్స్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి

- అవగాహన, శిక్షణ ఇవ్వాలి

**సైదాపూర్ మే 09 (ప్రజామంటలు):** భారతదేశం ప్రజలందరికీ భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల తాహసిల్దార్ కు మంగళవారం వినతి పత్రం అందించారు. ధర్మసమాజ్ పార్టీ రంగాల్లో అభివృద్ధి లేక అధోగతి పాలవుతున్నాయి. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు అవకాశాల్లో అంతస్తులో ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికీ భారత రాజ్యాంగం పై అవగాహన అవసరం. అందుకే ఈ దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథం ఉచితంగా పంపిణీ చేయాలని సైదాపూర్ మండల తాహసిల్దార్ ద్వారా కేంద్ర రాష్ట్ర




రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ల నరేష్ మాట్లాడుతూ.... ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం. అలాంటి గ్రంథం పట్ల నూటికి 90% ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైపోయిందని విమర్శించారు. దీనివల్ల ప్రజా జీవితం అన్ని ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిప్పారపు రమేష్, ఉపాధ్యక్షుడు మొలుగురి భూపతి, కమిటీ సభ్యులు రాజేందర్, కొమ్ముల శ్రీనివాస్, కొమ్ముల సంపత్, కొంకట సాగర్, బొరగల్ల శ్యామ్, రాకేష్, సతీశ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ కార్యక్రమానికి ప్రతినిత్యం వహిస్తున్న ఎంపీపీ భీమేశ్వరి, ఎంపీడీవో కంఠం ప్రభు

**ఇబ్రహీంపట్నం మే 09 (ప్రజామంటలు):** మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ఇబ్రహీంపట్నంలో ఈ నెల 15 నుండి 17 వరకు సీఎం కప్ 23 కార్యక్రమానికి సంబంధించి చైర్మన్ జాజాల భీమేశ్వరి, కన్వీనర్ ప్రభు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామం నుండి ఒక



టీం చొప్పున పాల్గొనుటకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సర్పంచ్ మరియు ఎంపీటీసీ ల సహకారంతో గురువారం సాయంత్రం 5 గంటల కు ఆడేటువంటి టీంలో వివరాలను అందజేయటకు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్ వంద మీటర్లు మరియు 400 మీటర్లు రన్నింగ్ (పురుషులు మరియు మహిళలు) ఆటలో ప్రావీణ్యం గల క్రీడాకారులు పాల్గొనేవారు తమ తమ పేర్లను నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి దొంద కృపాకర్, తహసిల్దార్ మహేశ్వర్, ఎస్సై ఉమసాగర్, ఎంపిటిసిలు, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిపురుష్ ట్రైలర్ అదుర్స్

## అద్భుతంతగా ..విజువల్ వండర్‌గా ట్రైలర్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఆదిపురుష్' ట్రైలర్ వచ్చేసింది. ట్రైలర్ గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే నెక్స్ట్ లెవల్లో ఉంది. ఈసారి రాఘవ రామునిగా బాక్సాఫీస్ కుంభస్థలానికి ప్రభాస్ గురిపెట్టారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. మర్యాదా పురుషోత్తముడు అయిన రాముడు, మర్యాదకు విరుద్ధమైన పని ఏది చేయడని, కనుసైగ చేస్తే పోరాటం చేసే సైన్యం ఉన్నప్పటికీ.. సీతాదేవి ప్రాణం కంటే మర్యాదకు ఎక్కువ విలువ ఇచ్చారని 'ఆదిపురుష్' ట్రైలర్ లో చెప్పుకొచ్చాడు దర్శకుడు ఓం రౌత్ చెప్పారు. ఇక ట్రైలర్ లో ఒక్కో షాట్, ఒక్కో విజువల్ రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంది. రాముడు, సీత, లక్ష్మణుడు,హనుమంతుడు, రావణాసురడు.. ఇలా ప్రతీ పాత్ర క్రియేషన్ చాలా బాగుంది. అంతేకాదు.. టీజర్ రిలీజ్ అప్పుడు వినిపించిన కామెంట్స్ మళ్ళీ వినిపించకుండా చాలా జాగ్రత్త పడ్డారు. ట్రైలర్ చూస్తుంటే.. మూవీలో కళ్ళు చెదిరే విజువల్స్ ఉండనున్నాయని అర్థమవుతోంది. 3డిలో ఈ షాట్స్ ఆడియన్స్ ని మెస్మరైజ్ చేయడం ఖాయం. ఇక నటీనటుల విషయానికి వస్తే.. రాఘవుడిగా ప్రభాస్ పర్ఫార్మెన్స్ నెక్స్ట్ లెవల్లో ఉంది. రాముడి పాత్రకి పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాడు. ఇక మరో ముఖ్యమైన పాత్ర సీత. ఆ పాత్రలో కృతి సనన్ కూడా పేరెక్ట్ యాప్ట్ అనిపించింది. రావణుడిగా సైఫ్ ఆలీ ఖాన్ కూడా నెక్స్ట్ లెవల్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. మొత్తంగా సినిమాలో చేసిన ప్రతీ యాక్టర్ కి ఈ సినిమా ఓ ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోవడం ఖాయం. ట్రైలర్ లో డైలాగ్స్ కూడా చాలా అద్భుతంగా ఉన్నాయి.. 'రాఘవుడు నన్ను పొందడానికి శివ ధనుస్సు విరిచాడు. ఇప్పుడు రావణుడి గర్వాన్ని కూడా విరిచేయాలి' అని సీతా దేవి చెప్పిన డైలాగ్, 'నా కోసం పోరాడకు. వేల సంవత్సరాల తర్వాత తల్లులు మీ వీరగాథను చెబుతూ పిల్లల్ని పెంచాలి. ఆ రోజు కోసం పోరాడండి. పోరాడతారా? అహకారం రొమ్ము చీల్చి... ఎగురుతున్న విజయ ధ్వజాన్ని పాతండి' అని శ్రీరాముని పాత్రలో ప్రభాస్ చెప్పే డైలాగ్ వింటుంటే.. గూస్ బంప్స్ రావడం పక్కా. అంటూ హనుమంతుడు మాటలతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ప్రతి డైలాగ్‌లోనూ హనుమంతుడి భక్తి కనిపిస్తోంది.'మీరు అయోధ్యకు యువరాజు.. ఒక్క సైగ చేస్తే సమస్త సైన్యం మన కోసం పోరాడుతుంది' అని లక్ష్మణుడు చెప్పగా అది మర్యాదకు విరుద్ధం అని రాఘవ పాత్రధారి ప్రభాస్ చెప్పడం ఆకట్టుకుంటోంది. 'మీకు వదినమ్మ ప్రాణాల కన్నా మర్యాదే అధిక ప్రియమైనదా? అని లక్ష్మణుడు అనగా.. నా ప్రాణమే జానకీలో ఉంది. కానీ ఆ ప్రాణాల కన్నా మర్యాదే అధిక ప్రియమైనది' అని చెప్పడంతో మరాద్య, రాజ్య ప్రతిష్ట కోసం రాముడు ఎంతగా ఆలోచిస్తాడో తెలుస్తోంది. ఈ చిత్రం జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. సమయానికి రాకపోయినా ట్రైలర్ మాత్రం అదిరిపోయింది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# దేవుడే దిగివచ్చినా.. టైటిల్ కన్ఫర్మ్ కాలేదా

## పవన్, సాయిధరమ్ చిత్ర టైటిల్‌పై సస్పెన్స్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ , సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకుంటోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. టైటిల్ ఇదేనంటూ ఓ టైటిల్ బాగా ట్రెండ్ అవుతోంది. అయితే ఈ చిత్రానికి ఇంతకుముందు కూడా చాలా టైటిల్స్ వైరల్ అయ్యాయి. మరీ ముఖ్యంగా ఇందులో పవన్ కల్యాణ్ దేవుడి పాత్ర చేస్తుండటంతో.. 'దేవుడే దిగివచ్చినా' అనే టైటిల్ దాదాపు కన్‌ఫర్మ్ అయినట్లుగా వార్తలు వినిపించాయి. కానీ ఇప్పుడా టైటిల్ ప్లేస్‌లో మరో టైటిల్ వచ్చి చేరింది. దాదాపు ఇదే టైటిల్ కన్‌ఫర్మ్ అనేలా ప్రస్తుతానికైతే టాక్ నడుస్తుంది. ఇంతకీ ఆ టైటిల్ ఏమిటంటే.. చిత్రానికి 'బ్రో' అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారట. ఇది తమిళంలో తెరకెక్కి మంచి విజయం సాధించిన 'వినోదయ్య సిత్తం' చిత్రానికి రీమేక్ అనే సంగతి తెలిసిందే. ఆ సినిమాని తెరకెక్కించిన టాలెంటెడ్ యాక్టర్, డైరెక్టర్ సముద్రఖని ఈ చిత్రానికి కూడా దర్శకుడు. తమిళ్‌లో దేవుడి పాత్రలో స్వయంగా సముద్రఖనినే నటించారు. ఈ రీమేక్‌లో మాత్రం పవన్ కల్యాణ్ ఆ పాత్రను చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి టాకీపార్ట్ మొత్తం పూర్తయినట్లుగా మేకర్స్ ఎప్పుడో ప్రకటించారు. ఇంకా ఓ పాట చిత్రీకరించాలని అంటున్నారు. ఈ పాట చిత్రీకరణ కోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఓ భారీ సెట్‌ను రూపొందించినట్లుగా తెలుస్తోంది. ఈ పాట పబ్‌లో చిత్రీకరించాల్సి ఉండటంతో.. గ్రాండ్‌గా పబ్ సెట్ వేశారని.. త్వరలోనే పాటను చిత్రీకరించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'ఓజీ' షూట్‌లో ఉన్నారు. మరోవైపు సాయిధరమ్ తేజ్ 'విరూపాక్ష' ఇతర భాషలలో రిలీజ్ విడుదల సందర్భంగా చిత్ర ప్రమోషన్ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. వీరిద్దరూ ఫ్రీ అవ్వగానే ఈ సాంగ్ చిత్రీకరణ జరపనున్నారని తెలుస్తుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ బ్యానర్‌పై రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని జూలై 28న విడుదల చేయనున్నామని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ చిత్ర టైటిల్‌ను కూడా అతి త్వరలో మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారని తెలుస్తోంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com